స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- బి.నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 334 • హైదరాబాద్ 25-12-62 మంగళవారం • 4 పేజీలు 7 నయాపైసలు

1963 జనవరినుండి సహకార స్టోర్స్

హైదరాబాద్, డిసెం 24: 1963 జనవరి మొదటివారంలో ప్రభుత్వోద్యోగుల వినిమయ సహకార స్టోర్స్‌నుండి సామానుల విక్రయం ప్రారంభం కాగలదు. ఇంట నగరాలలోని వివిధ ప్రాంతాలలో మొత్తం పది డిపోలు ఏర్పరచబడుతవి. పొంగల్ సందర్భంగా (సంక్రాంతి) ఒక క్లాత్ స్టోర్స్‌గూడా తెరువబడుతుంది. శ్రీ ఎ. ఎస్. ఎస్. మూర్తి అధ్యక్షునిగా, యు. వి. ఎస్. శాస్త్రి కార్యదర్శిగా, శ్రీయుతులు రామన్ రావు అంజాట్కి, సురేంద్రనాథ్, భద్రయ్యలు ఉపాధ్యక్షులుగా ఈ స్కీము అమలుకు పదిహేడుగురు డైరెక్టర్ల బోర్డు ఒకటి ఏర్పాటు చేయబడింది. జిల్లాలలోగూడా ఇట్టి స్టోర్స్ ఏర్పరచబడుతవి.

యూనివర్సిటీ సెనెటు 2 స్థానాలకు ఉపఎన్నికలు

హైదరాబాద్, జనవరి 24: రాష్ట్ర శాసనమండలి నియోజకవర్గం నుండి ఉస్మానియా యూనివర్సిటీ సెనెటు రెండు స్థానాలకు ఉపఎన్నిక జరుగుతుంది. పూర్వ సభ్యులు శ్రీ. ఎస్. రావు, శ్రీమతి వైజన్నిసా బేగం పదవీకాలం పూర్తి అయినందున ఈ ఉపఎన్నిక అవసరమైంది. ఈ రెండు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులుగా శ్రీ ఎస్. నిజాలారెడ్డి, వైజన్నిసాబేగం పోటీ చేస్తున్నారు. ప్రతిపక్ష వర్గాలనుండి శ్రీ వి. వి. రాఘవాచారి నిలబడుతున్నారు. పోస్టల్ బ్యాలెట్ పద్ధతిపై జరిగే ఈ ఎన్నికలో ఫలితాలు 1963 జనవరి 8వ తేదీన వెల్లడికావచ్చు.

వ్యవసాయాన్ని ఆధునికం చేసి ఉత్పత్తిని పెంచండి

రాష్ట్రంలో 2న్నర లక్షల టన్నుల ధాన్య సేకరణ

మణుగుకు రు. 17.25 ధర నిర్ణయం: 10 వేల టన్నుల మేలుబియ్యం ఎగుమతికి అనుమతి

హైదరాబాదు, డిసెం 24

ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాల నుండి యీ యేడాది రైస్ మిల్లర్ల ద్వారా కేంద్ర ప్రభుత్వానికిగాను రాష్ట్ర ప్రభుత్వము 2న్నరలక్షల టన్నులముతక బియ్యాన్ని సేకరిస్తుంది. కొనుగోలు పన్నుతోపాటు మణుగుకు రు. 17.25 లు ధర యివ్వబడుతుంది. ఇది 1959 లో ధాన్య సేకరణ ధరకన్న 0.75 న. పై. లు అధికం.

నేటి విషయాన్ని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి విలేఖరులకు తెలియజేశారు. డిసెంబరు 19, 20 తేదీల్లో ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం, మిల్లర్లు, కేంద్ర ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశం జరిగి యీ నిర్ణయాలు గైకొనబడ్డాయని మంత్రి తెలిపారు.

మామూలు మార్కెటులో ముతక బియ్యం ధర కొంత పెరిగినప్పటికీ కూడా మణుగు రు. 17.25 ల ధరకే ఇవ్వడానికి మిల్లర్లు అంగీకరించారని శ్రీ బలరామిరెడ్డి ప్రకటించారు.

మేలు బియ్యం ఎగుమతికి అనుమతి

ఇందుకు బదులుగా కేంద్రప్రభుత్వం దక్షిణాహార మండలంనుండి రైతికి 10వేల టన్నుల మేలురకము బియ్యాన్ని ఎగుమతి చేయడానికి మిల్లర్లకు అనుమతించింది. దక్షిణాహార మండలంలో ఆంధ్రప్రదేశ్, మద్రాస్, మైసూర్, కేరళ రాష్ట్రాలున్నాయి.

రాష్ట్రంలో ఎగుమతి చేయడానికి లభించే మిగులుధాన్యం ఆరు వేల టన్నులకుపైగా ఉందనీ కింద చేరు రాష్ట్రంనుండి ఆరు లక్షల టన్నుల బియ్యం ఎగుమతి అయ్యాయనీ మంత్రి అన్నారు.

పంటలస్థితి సంతృప్తికరం

భారీ వర్షాలవల్ల కంకులుబట్టే సమయానికి అతివృష్టి సంభవించడంవల్ల కొన్నిచోట్లల్లో వరివంట కొంత దెబ్బతిన్నప్పటికీ మొత్తంమీద బియ్యం ఇతర కాయధాన్యాల పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నదనీ ఈ యేడాది రాయలసీమ ముప్పుగు పెట్టప్రాంతాలలో రాలుబడి కాగున్నందున అకొరత యీ రకంగా భర్తీ కాగలదనీ శ్రీ బలరామిరెడ్డి తెలిపారు.

ఫెర్టిలైజర్ లకు లోటుఉండదు

రాష్ట్రానికి కావలసిన ఫెర్టిలైజర్లు వస్తలు చేయడానికి కేంద్రం అంగీకరించిందని కూడా వ్యవసాయ మంత్రి చెప్పారు.

కావులకై అధిక ఋణాలు

కావులనిర్మాణానికియిచ్చేఋణాల అడ్వాన్సులను కాపికి రు. 15 నుండి పెంచారు. 5500 నుండి 8 వేల కాపా ఇవ్వాలని ప్రభుత్వం తలపోస్తున్నట్లు కూడా వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి తెలియజేశారు. పశ్చిమ కావుల పథకం క్రింద యీ యేడాది 93 లక్షలు కేటాయించబడగా వచ్చే యేడాది 2 కోట్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన అన్నారు.

బియ్యం సేకరణ పథకం వివరాలు నిర్ణయించేందుకు డిసెంబరు 28 న హైదరాబాదులో రాష్ట్రప్రతినిధులు, కేంద్ర ప్రతినిధులు, మిల్లర్లసమావేశం జరుగనున్నది.

విశ్వభారతిలోని చైనా ఆచార్యుడు

శాంతినికేతన్, డిసెం 24

విశ్వభారతి స్నాతకోత్సవంలో ప్రధాని శ్రీ నెహ్రూ చైనా దండయాత్రను గురించి తెలుపుతున్నప్పుడు చీనా భవన్ అధిపతి డా॥ డన్ యున్ పాన్ కాష్పాకులుడయ్యాడు. చైనా ప్రజలతో చైనా సంస్కృతితో మనకేమీ వైమనస్యం లేదని శ్రీ నెహ్రూ చెబుచుండగా ఆయన తన పక్కన నేత్రాల్ని తుడుచుకున్నాడు. డా॥ పాన్ గత 20 సంవత్సరాలుగా శాంతి నికేతన్‌లో ఉండి చైనా నాగరకత సంస్కృతిపై పరిశోధన చేస్తున్నాడు. గురుదేవునితో కలిసికూడా చాలా రోజులు ఆయన పనిచేశాడు.

రెండు లాంచీలు ఢీకొని 9 మంది మృతి

ఢాకా, డిసెం 24

ఇక్కడికి 7 మైళ్ళ దూరంలోగల బురి గంగానదిలో రెండు మోటార్ లాంచీలు నిన్న ఢీకొనడంవల్ల తొమ్మిది మంది నీటమునిగి చనిపోయి ఉంటారని తలచబడుతున్నది.

చైనాప్రజలంటే మనకేమీ ద్వేషం లేదు

చైనా ప్రభుత్వ దురాగతాల్నే నిరోధిస్తామని విశ్వభారతిలో శ్రీ నెహ్రూ ప్రకటన

శాంతినికేతన్, డిసెంబరు 24

చైనా ప్రభుత్వం కావించిన కొన్ని దురాగతాలను నిరోధించాలని భారత ప్రజలు, ప్రభుత్వమూ కృతనిశ్చయమయి ఉన్నదేకాని యీ దురాగతాలకై చైనా ప్రజలు-సంస్కృతిపట్ల భారతదేశానికేమీ విద్వేషంలేదనీ భయవిద్వేషాలకు మనం లొంగరావనీ నేడు ప్రధాని శ్రీ నెహ్రూ విశ్వభారతి స్నాతకోపన్యాసమిస్తూ ఉద్ఘాటించారు.

శాంతినికేతన్‌లోని చీనాభవన్‌కు ప్రస్తావించి ఆయన అంతర్జాతీయ సహకారానికి అది చిహ్నమని అభివర్ణించారు శాంతినికేతన్‌లో యిద్దరుచైనా ఆచార్యులున్నారు. మనకు చైనా వారన్నా చైనా సంస్కృతి అన్నా ఎట్టి ద్వేషమూ లేదనడానికే నిదర్శనం. చైనా ప్రభుత్వం కొన్ని దురాగతాలు కావించి మన దేశంపై దండయాత్రచేసింది, దానికే నిరోధిస్తాం అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ఈ ఉదయం శాంతినికేతన్‌లోని ప్రఖ్యాత ఆమ్రవనంలో స్నాతకోత్సవం ఛాన్సలర్ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన జరిగింది. 218 మందికి డా॥ సి. వి. రామస్వామి అయ్యర్ డిగ్రీలు బహూకరించారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ పద్మజా నాయుడు, ముఖ్యమంత్రి శ్రీ వి.సి. సేన్, శ్రీమతిఇందిరాగాంధి, ప్లానింగ్ కమీషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ కూడా హాజరయ్యారు.

ఛాన్సలర్ హోదాలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ బ్రిటిష్ సామ్రాజ్యభార విముక్తికి పోరాడినప్పుడు కూడా భారతీయులు కొన్ని సిద్ధాంతాలను కట్టుబడే ఉన్నారనీ బ్రిటిష్ ప్రజలతో ఎట్టి వైమనస్యమూ మనకులేదు కాబట్టే స్వాతంత్ర్యానంతరంకూడా ఇంగ్లీషు భాషనూ, పార్లమెంటరీ విధానాన్ని అధ్యయనం చేస్తున్నామనీ తెలిపారు. దురాక్రమణపరుల నెదిరించాల్సిందే, అంతమాత్రాన కొన్ని మూల సిద్ధాంతాల్ని పాటించకుండా విడువరాదు. తిరిగి చైనా ప్రజలతో స్నేహసంబంధాలేర్పడగల సమయానికై ఎదురుచూడగలం అని శ్రీ నెహ్రూ అన్నారు.

యుద్ధవాతావరణం బహుశా తొలగి, ప్రతివారి మనస్సులో ఉద్రేకం, విద్వేషం వ్యాపిస్తాయి. ద్వేషించడంమంచి విషయం కాదు. భారతంకంగా మన కేర్పడేశక్తిని ఇలా వృథపుచ్చరాదు అని శ్రీ నెహ్రూ అన్నారు. దేశం ఎదుర్కొంటున్న యీ అవాంతర పరిస్థితిలో కూడా నూతనోత్సాహాన్ని పొందేనిమిత్తం జ్ఞానవిద్యాక్షేత్రానికి వచ్చానని శ్రీ నెహ్రూ ప్రస్తావించారు.

(వివరాలకై చూడుడు)

పాండురంగఆశ్రమంలో సప్తాహం

తాండూర్, డిసెం 24

స్వస్తి శ్రీ శుభకృత్ నామ సం॥ మాఘ శు॥ 10 తేదీ 8-2-63 ఆదివారం మొదలు మాఘ బ॥ 2 తేదీ 10-2-63 శనివారం వరకు శ్రీ పాండురంగ ఆశ్రమము తంగోలులో పండురోజుల పాటు నామ సప్తాహోత్సవము పారాయణములు ఉపన్యాసములు హరికథ (కాలక్షేపము) మున్నగు కార్యక్రమములు జరుగును.

రైతులకు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ విజ్ఞప్తి

ఆనంద్, డిసెం 24

వ్యవసాయంలో ఆధునిక పద్ధతుల ప్రవేశపెట్టి రైతులు దేశాన్ని ఆహారోత్పత్తిలో స్వయంపోషకం సమృద్ధం చేయాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు కోరారు.

మన దేశంలో 75 శాతం వ్యవసాయమే వృత్తిగా ఉన్నా ఇతర దేశాలనుండి ఆహార ధాన్యాల దిగుమతి చేసుకునే స్థితిలోనే ఉన్నామని ఇది శోచనీయమైన పరిస్థితి అని రాష్ట్రపతి అభిప్రాయ పడినారు.

నేటి మధ్యాహ్నం ఇచ్చట పాడి పరిశ్రమ కళాశాల భవనానికి శంకుస్థాపనచేస్తూ వీరు పైవిధంగా విజ్ఞప్తి చేశారు. ఈ కళాశాలకు రు. 20 లక్షల ఖర్చుతో ఆనంద్ వ్యవసాయ సంస్థ ఏర్పరుస్తున్నది.

మన దేశంలో 75 శాతం ప్రజ వ్యవసాయమే వృత్తిగా ఉన్నా ఇంకా ఇతర దేశాలనుండి ఆహార ధాన్యాల దిగుమతి చేసుకుంటున్నామని కొన్ని దేశాలలో పది శాతం ప్రజే వ్యవసాయాన్ని చేస్తూ తమ దేశాన్ని ఆహార విషయకంగా స్వయం సమృద్ధం చేయడమేకాక ఇతర దేశాలకు ఆహార ధాన్యాల దిగుమతి చేయగలుగుతున్నారనిరాష్ట్రపతి తెలిపారు.

"భారతదేశం వ్యవసాయంలో వెనుకబడి ఉన్నది. దీనికి కారణం సాంకేతిక విజ్ఞాన లోపం పాత పద్ధతులే అనుసరిస్తూ ఉండటం" అని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు మన దేశాన్ని ఆహార విషయకంగా స్వయం సమృద్ధం చేయడానికి అడ్డంకి ఏమీ లేదు, భారత రైతులు ఆధునిక పద్ధతుల అవలంభించి వ్యవసాయాన్ని విజయవంతమైన వృత్తిగా చేసుకొనగల సమర్థులు అని చెప్పారు.

ఆనంద్‌లో నిరాడంబరంగా సమర్థంగా పని జరుగుతున్నందుకు సంతృప్తిని వ్యక్తంచేశారు. డాక్టర్ రాధాకృష్ణన్, వ్యవసాయాన్ని గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధిపరచడానికి ఇట్టి కృషి అవసరమన్నారు.

ఆవులను పూజించి మరొకవైపు అతి క్రూరంగా జంతువుల హింసించడంవల్ల ప్రయోజనంలేదని జంతువుల సంరక్షణ విషయమై తగుశ్రద్ధ తీసుకోవాలని రాష్ట్రపతి సూచించారు. ఆనంద్‌లోగల ఇట్టి సంస్థలు దేశవ్యాప్తంగా ఏర్పడాలని అభిలషించారు.

అరటితోటకు నాదస్వరం ఎరువు

అణ్ణామలై నగర్, డిసెం 24

తంజావూరు జిల్లా భాస్కర రాజపురం అను గ్రామంలో ఒక అరటితోటకు ప్రతి దినం ఉదయంపూట అరగంట సేపు నాదస్వరాన్ని దోహదముగా వినిపించగా వండ్లు, ఆకులు, గెలలు మునుపటికన్న సమృద్ధిగా లభించాయని తెలుస్తున్నది. శ్రీ జి. శ్రీనివాస అయ్యర్ తన సోదరునితోసహా నాల్గువేలపాటు యీ అరటితోటకు నాదస్వరం దోహదం యిచ్చారట. వీరు రెండు తోటల్ని తీసుకొని అందులో ఒక దానికి "శహనా" రాగంలో లౌడ్‌స్పీకర్ ద్వారా నాదస్వరం వినిపించగా యీమార్పు కనిపించింది. చెట్టుకు 13ఆకులు గెలకు 250 నుండి 350 దాకా పళ్ళు కాశాయట. సంగీతం వినిపించబడని తోటలో చెట్టుకు 5 ఆకులు 82 మండి 200 పళ్ళు మాత్రమే ఉన్నాయట.

వరి, గోధుమ, పొగాకు, ఉల్లిగడ్డ, టొమాటో పంటి పంటలకు కూడా సంగీతం ఎరువుగా చేయవచ్చునని అణ్ణామలై యూనివర్సిటి పరిశోధనల వల్ల తెలుపుతున్నది.

రు. 250 తెచ్చిన పూలదండ

హైదరాబాద్, డిసెం 24

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఈ మధ్య హైదరాబాదుకు వచ్చినప్పుడు ఆబిడ్ రోడ్డులోగల ఇన్‌కంటాక్స్ ఆఫీసులనుసందర్శించినప్పుడు చెల్లించేవారికి ఈ శాఖమీద విశ్వాసం కలిగించేట్లుగా చేయాలనిఉద్యోగులకుద్బోధించారు. ఈ సందర్భములో ఆయనకు వేసిన పూలదండను వేలం వేయగా 250 రూపాయలకుఅమ్ముడుపోయింది. ఆ మొత్తాన్ని జాతీయ రక్షణ నిధికి ఇచ్చారు. నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం తమకొక సంవత్సరంపాటిచ్చే దుస్తులను వదులుకొనగలమని, అందుకయ్యేఖర్చు అవిధంగా చైనా ప్రభుత్వానికి మరొకవిధంగా తోడ్పడగలదనిసూచించింది

కృష్ణా-గోదావరి నదులపై ప్రాజెక్టులు

రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సూచన

హైదరాబాదు, డిసెం 24

పూర్తి దేశానికి ప్రయోజనకారి కాగల కృష్ణా-గోదావరి నదులపై నిర్మించే పథకాలను వెంటనే అమలుపరచే విషయమై ఒక ఒప్పందానికి రావడానికి ఈనదులకుసంబంధించిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం కావడముతగునని ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి నేడు సూచించారు.

ఈ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశమైతే మన రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి అవసరకతచాలా ఉందని ఆకారతవల్లనే ఈ రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందలేకపోతున్నదన్నారు శ్రీ సుబ్బారెడ్డి. ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్రప్రదేశ్ కేంద్ర అధ్యక్షుల్లో కాంక్రీట్ లెక్చరుజీలో అత్యవసర కోర్సుకు ప్రారంభోత్సవం చేస్తూ వీరు అంతర్రాష్ట్రీయ నదీ జలాల వివాద కారణముగా శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టువని ప్రారంభించబడలేదన్నారుఆంధ్రప్రదేశ్‌లోకొన్ని నదీ ప్రాజెక్టుల చేపట్టితే విద్యుచ్ఛక్తి ఉత్పాదనతోపాటు ఆహారోత్పత్తి బాగా పెరిగేదన్నారు.

రాష్ట్రీయ తత్వంతోకాక జాతి ప్రయోజనాల దృష్ట్యా ఈ అంశాల ఆలోచించాలని కోరారు రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి.

కటాంగా సమితిసైనికులతో పోరు

బెల్జియం సైనికులచే హెలికాప్టర్ కూలగొట్టబడిన వైనం

ఎలిజబెత్‌విల్లి, డిసెం 24

కటాంగా సైనికులు నేడు సమితి స్థావరాలపై బాంబుల జరిపి ఒక హెలికాప్టర్‌ను కూలగొట్టారు సమితిసైనికుల బలప్రదర్శనానంతరం హెలికాప్టర్‌ను తిరిగిఇవ్వవలేనారు. ఈ హెలికాప్టర్‌లోగల 9 మందిగాయపడినసమితి సైనికులు కటాంగా సైనికులు వశపరచుకున్నారు.

యూనియన్ మైనరీవద్ద కటాంగా సైనికులకు సమితి సైనికులకు ఘర్షణ ప్రారంభమైంది. కటాంగా సైనికులు సమితి ఒథోపి యిన్ సైనికులబాంబుల జరుపుకున్నారు.

ఇండియాకు ఆయుధ సహాయం

ఇంకా తుది నిర్ణయం జరుగలేదని స్పష్టీకరణ

లండన్, డిసెం 24

భారతదేశానికి పాశ్చాత్య రాజ్యాలు ఇచ్చే ఆయుధ సహాయం ఎంతో ఇంకా నిర్ధారణ చేయబడలేదని బ్రిటిష్ కామన్ వెల్త్ కార్యాలయం ప్రకటించింది.

బ్రిటిష్ యునైటెడ్ స్టేట్సు భారతదేశానికి 45 మిలియన్ స్టెర్లింగ్‌ల విలువగల ఆయుధ సామాగ్రిని సరఫరా చేయ నిర్ణయించాయని ఒక లండన్ వార్తా పత్రిక ప్రచురించిన వార్తలపై ఈ కార్యాలయ ప్రతినిధి వ్యాఖ్యానిస్తూ భారత ప్రభుత్వంతో సంప్రదించనిది ఆయుధ సహాయం విషయమై తుది నిర్ణయం జరుగదని తెలిపారు. ఇంకా సంప్రదింపులు పాగుతూనే ఉన్నాయన్నారు.

27 న ఇండియా-పాక్ సంప్రదింపులు ప్రారంభం

రావల్పిండి, డిసెం 24

కాశ్మీర్ మరియు ఇతరవివాదాంశాలపై ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య మంత్రుల స్థాయి సంప్రదింపులుపూర్వం నిర్ణయింపబడినటులు ఈనెల 28 నుండికాక 27 నుండి మొదలౌతవి.

పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ. పార్థసారథి ఈసంప్రదింపుల్లో పాల్గొనే నిమిత్తం కరాచీనుండి ఇక్కడికి వచ్చారు. పాకిస్తాన్ మంత్రి మండలి సభ్యుల శ్రీ పార్థసారథి కలవగలరు గూడా.

భారత రైల్వేల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ భారతప్రతినిధివర్గం యొక్క ఇతరసభ్యులు డిసెంబర్ 28న ప్రత్యేక విమానం లో ఢిల్లీనుండి ఇక్కడికి వస్తారు. అదేరోజు స్వర్ణసింగ్ పాక్ అధ్యక్షులు అయూబ్ ఖాన్‌ను కలుస్తారు. పాక్ పరిశ్రమల మంత్రి జె.ఎ. భుట్టో పాక్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తారు. భుట్టో నేడు పాక్ విదేశాంగ మంత్రాంగ అధికారులతో భారత ప్రతినిధివర్గంతో చర్చించే అంశాల గూర్చి సంప్రదింపుల ప్రారంభించారు.

ట్యూనిస్ ప్రభుత్వంపై కుట్ర

ట్యూనిస్, డిసెం 24

ట్యూనిస్ ప్రభుత్వంపై కుట్ర పన్నారన్న దాదాపు ముప్పది మంది నేడు అరెస్టు చేయబడినారు.

తక్కువమాట్లాడి యెక్కువ పనిచేయాలి

ఆనంద్, డిసెంబర్ 24

మనం తక్కువ మాట్లాడాలనీ యెక్కువ పనిచేయాలనీ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ సలహాఇచ్చారు.

అధికంగా మాట్లాడటంలో మనది పైచేయిగా ఉన్నది. మనంచెప్పేదేదో ఆచరణలో పెట్టే మన సత్తాన్ని ప్రతి భారతీయుడు అలవరచుకోవాలి.

కటాంగా-సమితి సేనలమధ్య యుద్ధం

కటాంగా రాజధానిలోనే ప్రారంభం

ఎలిజబెత్‌విల్, డిసెంబర్ 24

కటాంగా రాజధాని ఎలిజబెత్‌విల్‌లోనే నేడు కటాంగా దళాలకు, ఐక్యరాజ్యసమితి దళాలకు మధ్య భీషణ సంగ్రామం ప్రారంభమయింది.

కటాంగా రాజధాని శివార్లలో కటాంగా దళాలు సమితికి చెందిన బెల్జియన్ సేనలమీద బాంబులు ప్రారంభించాయి.

తొలివార్తలను బట్టిచూస్తే చాలా మంది చనిపోయారని కటాంగా వర్గాలంటున్నాయి. యూనియను మైనియర్ ప్లాంటు సమీపాన యీ యుద్ధం ప్రారంభమైంది. ఈ ప్లాంటు సమీపం నుండి మొదట్లో రైఫిళ్ళు కాల్చబడ్డాయి. ఈ కాల్పుల శబ్దంవిని ఆఫ్రికన్లు నగరములోని ఆఫ్రికను పేటలకు పారిపోయారు. మార్కెటులో కొనుక్కోడానికి వచ్చిన ఆఫ్రికా మహిళలు కొన్నవస్తువులు తమకు హత్తుకుంటూవిల్లిన్ని బరచడాలాగుకుంటూ ఆతురతతో వస్తుగెల్లారు.

గుంటూర్‌లో భూగర్భ డ్రైనేజి స్కీము

గుంటూరు, డిసెం 24

ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సంజీవ రెడ్డి నేడు గుంటూరులో భూగర్భ మురుగు కాలువల స్కీముకు శంకుస్థాపన చేశారు. రు. 108 లక్షలతో ఈ స్కీము అమలుపరచ బడుతున్నది.

చుంబిలోయలో చైనా సైనికుల కేంద్రీకరణ

న్యూఢిల్లీ, డిసెం 24

చుంబి లోయలో చైనా సైనికుల కేంద్రీకరణ వార్తల సైనికాధికారులు గమనిస్తూనే ఉన్నారని విదేశవ్యవహారాల మంత్రాంగప్రతినిధి నేడు తెలిపారు.

పశ్చిమ విభాగం లేక నేఫాలోని వాలాంగ్ దిరాంగ్ తోంగ్‌లనుండి చైనీస్ సైనికుల ఉపరి హరణను తాము ధ్రువపరచ లేమన్నారు ఈ ప్రతినిధి. క్రింతవారం దిరాంగ్, తోంగ్, వాలాంగ్‌కు వెళ్లినపౌర అధికారుల బృందాలనుండి ఇంకా ఎట్టి సమాచారం అందలేదు. వీరికి చైనీయులు వారు వాగ్దానం చేసినటుల ఆయుధాలు ఇతర సామాగ్రిని అప్పగించినటుల తెలియదు.

అత్యవసర కమీషన్ల ఆఫీసర్ల శిక్షణ

పూనా, మద్రాసులలో ఆఫీసర్ల శిక్షణ పాఠశాలలు

న్యూఢిల్లీ, డిసెం 24

ఆఫీసర్ల శిక్షణ నిమిత్తం రెండు సైనిక పాఠశాలలను ఒకటి పూనాలోనూ రెండోది మద్రాసులోనూ నెలకొల్పాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. అత్యవసర కమీషన్ల నిమిత్తం కొత్తగా ఎంపికలైన అభ్యర్థులకు ఈ పాఠశాలలో తీవ్ర శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ రెండు పాఠశాలలు 1963 జనవరి 15 వ తేదీన అనగా సైనిక దినోత్సవం జరిగే రోజున ప్రారంభించబడతాయి.

పూనాలో ఆఫీసర్ల శిక్షణ పాఠశాలకు రక్షణ మంత్రి శ్రీ వై.బి. చ్యవన్ ప్రారంభోత్సవం జరుపుతారు. ఆయన వెంటనే నిర్దేశ సిబ్బంది అధిపతి జనరల్ జె.ఎన్. చౌదరికూడాఉంటారు. మద్రాసులో ఆఫీసర్ల శిక్షణ పాఠశాలకు ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం జరుపుతారు.

బ్రిగేడియర్ అజీత్ సింగ్ పూనా పాఠశాలకు కమాండెంటుగాను బ్రిగేడియర్ రామ్‌సింగ్ మద్రాసు పాఠశాలకు కమాండెంటుగాను నియమితులయ్యారు.

నుంచికోసమే మద్యనిషేధం

రద్దు ప్రతిపాదనలగురించి ప్రధానినెహ్రూ అభిప్రాయం

గుంటూరు, డిసెం 24

మద్యనిషేధం అమలువల్ల మంచి జరుగాల్సిన అంశమే పరిశీలనలోవున్నదని దానిని రద్దుచేయాలన్న తలంపు లేదని ప్రధాని శ్రీ నెహ్రూ గాంధీ మిషన్ అధ్యక్షులు శ్రీ టి.అమృతరావుకు వ్రాసిన ఉత్తరంలో తెలియచేశారుపట్టణాలలో శాంతిభద్రతల విషయితంగా పెరిగినందుకు ఆందోళనను వ్యక్తం చేశారాయన.

ఈ సందర్భంలో శ్రీ అమృతరావు ప్రధాని శ్రీ నెహ్రూకు వ్రాసిన లేఖలో మద్యనిషేధచట్టం రద్దుకు స్వయానా రాష్ట్ర కాబినెట్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తెలిపిన అభిప్రాయాలను దీనిదృష్ట్యా ముఖ్యమంత్రి చెప్పిన జవాబును వివరించారు.

జాతీయ రక్షణ నిధి సహాయార్థం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రచారణ కమిటీ (సాంస్కృతిక కార్యక్రమాలు) సమర్పించు

మనోరంజకరమైన నృత్యనాటికలు

ఝుంవేరి సిస్టర్స్ & బృందము (కాంబె)

వారిచే గురువారము (25-12-1962) నాడు రవీంద్రభారతి హాలులో

సాయంత్రం 6-30 గంటలకు ప్రదర్శించబడును.

టికెట్లు దొరుకు ప్రదేశములు:

తాజ్‌మహల్ హోటల్, (సికింద్రాబాద్ మరియు హైదరాబాద్). న్యూ తాజ్‌మహల్ హోటల్, (సుల్తాన్ బజార్). బృందావన్ హోటల్ మరియు రవీంద్రభారతి.

ఇది మన రాష్ట్ర నిశ్చయం

ఆంధ్రప్రదేశ్ ప్రజలమైన మనం జాతీయ రక్షణ నిధికి

3 న్నర కోట్లు

సమకూర్చటానికి దీక్షపూనాము

మూడున్నర కోట్ల రూపాయలంటే ఏమంత గగనం కాదు. వ్యక్తి ఒక్కంటికి ఒక్క రూపాయి పడుతుంది. అంతే ఈ మొత్తాన్ని తప్పకుండా సేకరిస్తాం. అది కూడా జనవరి 26 వ తేదీ నాటికే

జాతీయ రక్షణ నిధి

పాకిస్తాన్‌కు కాశ్మీరును వదిలి చరాదు

ఆర్. ఎస్. ఎస్. నాయకుడు శ్రీ ఎం.ఎస్. గోల్వాల్కర్ ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెం 24

రాష్ట్రీయ స్వయం సేవక సంఘం నాయకుడు శ్రీ ఎం.ఎస్. గోల్వాల్కర్ నిన్న కాశ్మీర్‌ప్రాంతములో జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ భారతదేశంలో సాంఘికముగా పర్యవసన్నగ్రస్తముగా నున్నవారు. ఏమాత్రం వెనుకంజ లేకుండా మన రక్షణ కృషి కొనసాగవలసిందే నన్నారు.

చైనాయుద్ధ విరమణ తర్వాత ఇండియా రక్షణశక్తిని పెంచివలసిందే కాని, యీ ప్రతిపాదనద్వారా చైనావారు ప్రపంచ మన్నులలో పందేపాల్ని సృష్టించి జాతిలో ప్రతిఘటన శక్తిని బలహీనపరచాలని ఉద్దేశించారనీ శ్రీ గోల్వాల్కర్ తెలిపారు. ఏరోతుపానులాగా వచ్చి సర్వనాశనము చేయకుండా దేశములో ఒకొక్కభాగాన్నే కబళించి అంతర్గత విధ్వంసక వర్గాలద్వారా దేశాన్ని వశపరచుకోడం ప్రమాదమైన యుద్ధవిధి అని శ్రీ గోల్వాల్కర్ హెచ్చరించారు. ఈ యుద్ధవిధి పరాజయమే యుద్ధ విరమణను చైనా పరకటించి ఉటుందని అయన అన్నారు.

భారతదేశము కొన్ని ప్రదేశాల్ని పాకిస్తానుకు కట్టబెట్టడము ద్వారా పాకిస్తాను బలాన్ని కొమ్ముకోల్పరని పాకిస్తానుకు స్పష్టముగా చెప్పాలని కూడా శ్రీ గోల్వాల్కర్ చెప్పారు. చైనాల్ల ఉభయ దేశాలూ పర్యవసన్నగ్రస్తమాన్న అభిప్రాయము యీ దశలో ప్రతిపాదనలుగాని వస్తాయేమో పులుగాని అరగా అని అయన అన్నారు.

కాశ్మీరు విషయములో పాకిస్తాన్ దుష్ప్రచారాన్ని గురించి ప్రధాని శ్రీ నెహ్రూ అనువర్తిస్తున్న విధానాన్ని శ్రీ గోల్వాల్కర్ ప్రశంసించారు. ఈరాడు కాశ్మీరును పాకిస్తానుకు వదిలించుకుంటే కొన్నాళ్ళ తర్వాత అస్సాం, బెంగాల్ లను కూడా కోరడము సంతరించవచ్చునని శ్రీ గోల్వాల్కర్ హెచ్చరించారు.

హైకోర్టుకు జస్టిస్ సెలవులు

హైదరాబాదు, డిసెం 24

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యీనెల 24వ తేదీ (సోమవారం)నుంచి 31 వ తేదీ (సోమవారము) వరకు క్రిస్మస్ కారణముగా మూసివేయబడుతుంది.

ముఖ్యమైన అప్పీళ్ళ దరఖాస్తులను న్యాయమూర్తి శ్రీ సంపంగి విచారిస్తారు ఈ వారం యీనెల 28 వ తేదీ వరకు 10 45లకు జరుగుతుంది. హైకోర్టు రిజిస్ట్రార్ వి. కృష్ణస్వామి సెలవుల్లో అధికారిగా వుంటారు. అత్యవసరమైన అప్పీల్ దరఖాస్తులను 24వ తేదీ మధ్యాహ్నము 2గంటలలోగా అయనకు అందజేయవచ్చు.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ శివిశానందమును యోగ్యత సంపాదించుటకు వేదే మువర్షిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చోపాస్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో విరాళ పొందిన వేలకొలది యువకులకు జీవించటానికి ఇచ్చును. ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ మహద్దాసశాలమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ 9 గంట నుంచి 1 వరకు సా 5 గంట నుంచి 9 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
Estd. 1947
వాంపల్లి తమస్ పబ్లిక్ గార్డెన్ రోడ్
హైదరాబాదు.

1968 ఆఫ్ సెట్ క్యాలెండర్స్

* వివిధ రకాలు
* కొత్త డిజైనులు
* పరువైన రంగులు

ఆర్డరు చేయడంలో ఆలస్యం కంగా కలుగకుండుటకు వెంటనే మీ ఆర్డర్లు బుక్ చేసుకోండి.

నారాయణ్ & కం
ఫోన్ నెం. 6270
పాతకలుక్ లాన్ మౌలాలీ అలం
హైదరాబాద్-9.
(A-A)

కుటుంబనియంత్రణ మార్గదర్శకం చక్కటి శ్రీ 4-10 శ్రీ పేజీ చూడ్డి
వ వ 12-9 మొ: 1-49 వరకు
(శాలివాహన శకము: 4-10-1884)
(25-12-1962 మంగళవారము)

" రాజునకును ధర్మము శస్త్రి జీవిక యొకండ వైశ్యుడాదన యైనన్ రాజవర మధురు మాంసము దాజట్టి యిడంగ బొందు పార్థ త్యాబున్."

... భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

25 డిశంబరు 1962

మంగళ వారము

తృతీయ ప్రణాళిక

—(0)—

క్రొత్తఢిల్లీ నుండి వినవచ్చుచున్న వార్తల ప్రకారము మొత్తముమీద తృతీయ ప్రణాళికలో పెద్ద మార్పు లుండవని రూఢిగా తెలియుచున్నది. అత్యవసర పరిస్థితివలన మన ఆర్థికవ్యవస్థలో కలిగిన పరిణామాలను గురించి ఉన్నతస్థాయిలో చర్చలు యింకను జరుగుచున్నప్పటికిని యిప్పటికే తృతీయ ప్రణాళికను గూర్చి, భవిష్యత్ జాతీయ ఆర్థిక వ్యవస్థను గూర్చి ఒక నికరమైన అభిప్రాయము, ఖచ్చితమైన దృక్పథము యేర్పడినట్లు స్పష్టమగుచున్నది. కమ్యూనిస్టు చైనా సామ్రాజ్యవాదుల దురాక్రమణ దాడి ఫలితముగ మన జాతీయ ఆర్థికవ్యవస్థకు, తృతీయ ప్రణాళికా కార్యక్రమాలకు పెద్ద దెబ్బ తగులగలదని దేశములోని అన్నివర్గాలు ఆందోళన పడినవి. రక్షణ అవసరాలదృష్ట్యా తృతీయ ప్రణాళికను పూర్తిగా మార్చివేయాలనే అభిప్రాయము యీ దశలో కేంద్ర ప్రభుత్వానికి, ప్రణాళికా సంఘానికి లేదని గూడ చెప్పవచ్చును, అయితే యీ సందర్భములో ఒక ముఖ్యమైన విషయాన్ని గమనించవలసి యున్నది; ప్రత్యక్షముగానైనా, పరోక్షముగానైనా రక్షణ కృషితో సంబంధము కలిగియున్న ప్రణాళికా పథకాలకు కేంద్ర ప్రభుత్వము అత్యధిక ప్రాముఖ్యతను యిచ్చుచున్నది. ఉదాహరణకు ఎరువుల ఉత్పత్తిని తీసుకొనవచ్చును. ఎరువులు ప్రత్యక్షముగా యుద్ధ ప్రయత్నాలకుపనికిరానివి; కాని వ్యవసాయోత్పత్తికి ఎరువులు యెంతో అవసరము. దేశములో తిండికొరత లేకుండాఉండుటకు, పరిశ్రమలకు తగిన ముడి సరుకులను అందించుటకు వ్యవసాయోత్పత్తిని అత్యధికము చేయవలసిన అగత్యము యీనాడు న్నది. అందుచేత 1963-64 ప్రణాళికా కార్యక్రమాలలో ఎరువుల ఉత్పత్తికి తగిన ప్రాముఖ్యత లభించుచున్నది.

1963-64 సంవత్సరపు ప్రణాళికా కార్యక్రమాలమీద మొదట అనుకొన్న దానికంటె యెక్కువ డబ్బును ఖర్చుపెట్టవలసి యుండగలదని చెప్పబడుచున్నది; రక్షణ సన్నాహాలకు తగినట్టుగా ప్రణాళికా కార్యక్రమాలను రూపొందించుట వలననే మొదటి అంచనాకు మించిన డబ్బు అవసరమగుచున్నది. ఇకముందు ప్రణాళికా కార్యక్రమాలలో భారీ ఇంజనీరింగ్, విద్యుచ్ఛక్తి, యంత్ర పరికరాల ఉత్పత్తి యంత్రాలు తదితరమైన పారిశ్రామిక విషయాలకు అత్యధికమైన ప్రాముఖ్యత యీయబడగలదు. ప్రజలదైనందిన జీవితములో అవసరమైన సైకిళ్లు తదితర వస్తువుల కొరత యేర్పడినా ఆశ్చర్యపడనవసరము లేదు; దేశరక్షణ ప్రయత్నాలలో భాగముగా కొన్ని రోజులవరకు ప్రజలు తమకు అవసరమైన వినియోగ వస్తువులను త్యాగము చేయవలసి రాగలదు. వ్యావసాయికముగా, పారిశ్రామికముగా స్వయం సమృద్ధమైన పటిష్టమైన దేశము మాత్రమే దీర్ఘకాలిక యుద్ధాన్ని విజయవంతముగా పూర్తి చేయగలదు. అందువలన మనము మన వ్యావసాయిక, పారిశ్రామిక, సాంకేతిక రంగాల అభివృద్ధి మీద యెక్కువ శక్తిని కేంద్రీకరించవలసి యున్నది. ప్రజాస్వామిక వ్యవస్థద్వారా మనము సాధించుచున్న బహ్మాండమైన ఆర్థిక, సాంకేతిక ప్రగతిని కమ్యూనిస్టు చైనా విచ్ఛిన్నము చేయదలచినది; చైనా కమ్యూనిస్టు యుద్ధోన్మాదుల యీ దురుద్దేశ్యము విఫలము కాగలదని మనము నిరూపించవలసి యున్నది.

—

సెల్లూరు జిల్లాలో అధికాహారోత్పత్తి యేర్పాట్లు

19వేల ఎకరాలలో 2వ పంటకు నీటి వసతి

వెల్లూరు, డిసెం 24

దేశంలోని అహారపు పరిస్థితులు దృష్ట్యా అధిక ఆహారోత్పత్తి సాగించుటకై వెల్లూరు జిల్లాలోని 19183 ఎకరాల భూమిలో 2వ పంట వేయుటకు నీటి వసతిని కల్పించుట కార్యక్రమము రూపొందించబడినది. ఈ సందర్భములో వెల్లూరుజిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. వి. గోపాలకృష్ణులు కలెక్టర్ శ్రీ ఎస్. శంకర్, శ్రీ వి. అప్పారావుగారు, వెల్లూరు రూరల్ డివిజన్ (వి. కట్పాడి, వి. పర్గిమ్యూటన్ యిరానీర్) పర్యటించి యిటీవల కోవూరు సర్కిల్ ప్రాంతాలలో రైతుల సమావేశాలు జరిపారు.

వచ్చే సంవత్సరం 18172 ఎకరాలు భూమికి, వేసవిలోగలు వచ్చే 2వ పంటకు 1000 ఎకరాలభూమికి కలిపి రిజర్వాయర్ నీరు సరఫరా చేయుటకు సమావేశములో అధికారులు మంజూరీలు యిచ్చారు.

పర్చేల్లి రిజర్వాయర్ నుంచి, వరి పంటకు డేమరో 4వ వేల ఎకరాల భూమికి నీరుయివ్వడానికి అధికారులు నిర్ణయించారు.

ఆటంబాంబు తయారు చేసే శక్తి మనకున్నది

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ విపులీకరణ

న్యూఢిల్లీ, డిసెం 24

"భారత ప్రభుత్వానికి ఆటంబాంబును తయారు చేసుకోడం చేతకాకపోలేదు. కాని ఆటంబాంబు తయారుచేయరాదని ప్రభుత్వం ఒక నిర్ణయం పెట్టుకున్నది" అని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ తెలిపారు.

అణ్వస్త్ర వ్యవహారాల్లోను అణుశక్తి అభివృద్ధి కృషిలోను ఇండియా ఎవరికీ వెనుకబడలేదు. అణుశక్తి వ్యవహారాల శాస్త్రజ్ఞానంలో 80 శాతం అణుబాంబు ఉత్పత్తికి వినియోగమయ్యేదే. ఈ శాస్త్రవిజ్ఞానం భారతదేశానికి లేకపోలేదు. కాని విశ్వసనీయ కార్యక్రమాలకై అణుశక్తిని వినియోగించరాదని భారత ప్రభుత్వము నిర్ణయించుకుంది అని ఇక్కడ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ విశ్వ సార్వజనీన విద్యా సంఘ స్వర్ణోత్సవాల్లో ప్రసంగిస్తూ అన్నారు.

బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రసెల్ తో ఒక రేడియో కార్యక్రమము ద్వారా జరిగిన సంభాషణను డా॥ రాధాకృష్ణన్ యీ సందర్భముగా జ్ఞాపకానికి తెచ్చుకొని ఉదాహరించారు.

మనమేలేని రాజ్యంలో (రష్యా) మీరు రాయకారిగా ఎలా వెళ్తారు వస్తున్నారని బెర్ట్రాండ్ రసెల్ తనను ప్రశ్నించగా రష్యనులు దేవునివిషయ సమస్యకు సంబంధించి తాను చెప్పినట్లు అయన అన్నారు. రష్యనులు నైస్తికులు నమ్మవారు నైస్తికులే ఏమిటి? సత్యపరిశోధన. రష్యనులకు సౌందర్యంలో నమ్మకముంది. జీవితములో సౌభ్యాలు మంచివిషయాలూ అన్నీ పాటించుకోవాలన్నతనన రష్యనులకుఉంది. సౌందర్యం, సౌమనస్యం యివి భగవంతుని గుణాలే. కాగా రష్యనులకు భగవంతునిలో విశ్వాసముందని తాను అర్థంచేసుకున్నానని డా॥ రాధాకృష్ణ యీ సమావేశంలో వెల్లడించారు.

—

ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్

పోటీ ఫలితాలు

గ్వాలియర్, డిసెం 24

నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన అఖిల భారత అంతర్విశ్వ విద్యాలయ జిమ్నాస్టిక్, వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో జరుపబడ్డ పోటీలో ఉస్మానియా యూనివర్సిటీ జట్టు 80 పాయింట్లు సంపాదించి మొదటి స్థానం పొందింది. మైసూరు, పూనా, జట్లకు 2, 8 స్థానాలు లభించాయి. శరీర పాటవ ఛాంపియన్ షిప్ పోటీలో ఉస్మానియా ఇంజిల్ పూర్ విశ్వవిద్యాలయ జట్లకు వరుసగా ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలు వచ్చాయి. జిమ్నాస్టిక్ టీం ఛాంపియన్ షిప్ పోటీలో విక్రం యూనివర్సిటీ మొదటి స్థానము, ఉస్మానియా, అగ్రాయూనివర్సిటీలకు 2, 3 స్థానాలు లభించినవి.

బరువులు యెత్తే పోటీలో ఉస్మానియాకు చెందిన శ్రీ మీర్ రషీద్ ప్రథమునిగా యెన్నికైనాడు. అల్లాహాబాదు యూనివర్సిటీకి చెందిన శ్రీ ఆర్. ఎస్. సింగ్‌కు ద్వితీయ స్థానం లభించింది. రోమన్ రింగ్స్ పోటీలో విక్రం యూనివర్సిటీకి చెందిన శ్రీ వాత్సే త్రిపాఠీలు ప్రథమద్వితీయులుగాను ఉస్మానియాకు చెందిన శ్రీ వెంకట్రావు తృతీయుడుగాను, ఎన్నిక కేసుకున్నారు. పారిజాంటల్ బార్ లో "విక్రం"కు చెందిన వాత్సే ప్రథమునిగా వచ్చాడు. శ్రీ భగవతీ ప్రసాద్ ద్వితీయుడుగాను, "విక్రం"కు చెందిన త్రిపాఠి తృతీయుడుగాను వచ్చారు.

—

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్

హైదరాబాదు, డిసెం 24

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నిన్నసాయంత్రము హైదరాబాదు నుండిగా మదురై వెళ్ళారు. వీరి విమానము మూడు నిముషాలు ఆలస్యంగా బయలుదేరింది.

—

ఆదివారపై పాక ఆదాయం

హైదరాబాదు, డిసెం 24

పాకిస్తాన్ 1961-62 లో రు 117 కోట్లు ఆదివారపు ఎగుమతులవల్లనంపాదించినది. ఇందులో రు. 85 కోట్లు ముడి వారు ఎగుమతివల్లను రు. 82 కోట్లు ఆదివారపు ఉత్పత్తులవల్లను లభించాయి.

ప్రజల సహకారానికి అభినందన

ప్రధాని నెహ్రూ

హైదరాబాదు, డిసెం 24

పట్టణాలలో నమూనా ప్రాంతం అంతటా డిసెంబరు 21 వరకూ సాగిన కానీకు రక్షణనిధికి వసూళ్ళు రూ. 205.3 లక్షలు. పై. ఇది మరో 79 గ్రామాలు అంతటా కూడా తేలుతుందని సమితి అధ్యక్షులు శ్రీ కె. ఆర్. వెంకటరెడ్డి తెలియజేశారు. ఈనెల ఆఖరులోగానే మరో 10వేలు వసూలు చేయగలరని అభిప్రాయపడ్డారు.

వెస్టుకాడ గ్రామస్థులు సర్పంచ్ శ్రీ వల్లారెడ్డి రక్షణ సమితి అధ్యక్షులు శ్రీ దశరథరెడ్డి కృషిలోరు 2400 వేసారించారు. మరో 1200 వేసారించగల మని అంటున్నారు.

1700 మంది జనాభాగల పాల్వాయి పేట గ్రామములో సర్పంచ్ శ్రీ డి. హనుమంతరెడ్డి కృషివల్ల రు. 2 వేలు వసూలైనాయి. గంగాదేవి కి వెన్నా సర్కిల్ మొత్తం మీద 10వేలు వసూలై నట్లుకూడా తెలుపబడుతున్నది.

మెదక్ జిల్లాలోని లోనీకలాన్ గ్రామములో రు. 680.50, లోనీఖుర్దు గ్రామములో రు. 267, లోడవల్లిలో రు. 800 రక్షణనిధికి సేకరించారు. లోనీకలాన్‌లోని ప్రాథమిక పాఠశాల పిల్లలే రు. 17 ఇచ్చారు.

రామాయంపేటలో కలెక్టర్ శ్రీ సి.ఎస్. శాస్త్రి అధ్యక్షతన "దేశభక్తి మాసము", "ప్రగతి"అను నాటకాలు ప్రదర్శించగా మొత్తము రు. 146 లు ఆదాయం రక్షణనిధికి సమర్పించారు. కలెక్టర్ వారింగిలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన జరిపారు కూడా.

—

రక్షణనిధికి లక్షా 20 వేలు విరాళం

విజయవాడలోని హైస్కూళ్ళ తరపున యివ్వడానికి హెడ్మాస్టర్ల నిర్ణయం

విజయవాడ, డిసెం 24

విజయవాడలోని హైస్కూళ్ళ తరపున రక్షణనిధికి లక్షా 20 వేలు రూపాయలు విరాళం యివ్వడానికి అయా స్కూళ్ళ హెడ్మాస్టర్లు నిర్ణయము తీసుకొన్నారు.

పశ్చిమ కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి ఎస్. సీతారామమ్మ అధ్యక్షతన యీ నెల 21 వ జరిగిన పట్టణ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో యీ నిర్ణయం తీసుకోబడింది. ఈ సమావేశానికి 9 స్కూళ్ళ హెడ్మాస్టర్లు హాజరైనారు. జిల్లా విద్యాశాఖాధికారిణి సమావేశములో ప్రసంగిస్తూ కాలా హైస్కూళ్లలో వసూలైన స్పెషల్ ఫీ నిధులలో ఖర్చుగాని మొత్తాలను రక్షణ నిధికి విరాళంగా యివ్వవలసిన అవసరాన్ని వివరించారు. స్పెషల్ ఫీ నిధులనుంచి రక్షణనిధికి విరాళము యివ్వడానికి హెడ్మాస్టర్లు సుముఖత వెల్లడించారు. విరాళాల వివరాలు యిలా. గాంధీనగర్, ఎస్. కె. వి. వి. హయ్యర్ సెకండరీస్కూలు రూ 88 వేలు, పాత జిల్లాలోని హిందూ హైస్కూలు రూ 9876 లు, గాంధీజీ మున్సిపల్ హయ్యర్ సెకండరీస్కూలు రూ 20,997 లు వి. వి. ఆర్. మున్సిపల్ హైస్కూలు (గవర్నర్ పేట) రూ 20,768 లు వ్యాసారాయణపురంలోని మున్సిపల్ హైస్కూలు రూ 24,40 లు మున్సిపల్ ఉర్దూ మిడిల్ స్కూలు రూ 741లు, అరోడలు పేటలోని హరిజన్ హైస్కూలు రూ 5,167 లు విద్యాధికి మాంటెస్సోరిస్కూలు రూ 748 లు స్కూళ్ళ గరపున రక్షణనిధికి విరాళమివ్వటమే కాక ఎన్. సి. సి. ఎన్. సి. సి. స్కౌటింగ్ తరల్ గైడ్ సర్వీసు కె. ఆర్. సి. సంస్థలలోని పరిపక్వతకు విద్యార్థులను ప్రోత్సహించాలని హెడ్మాస్టర్లకు జిల్లా విద్యాశాఖాధికారిణి విజ్ఞప్తి చేసారు.

—

సర్దార్ పటేల్ కాంస్య విగ్రహం

రేపట్లికుడేలాడు ఆవిష్కరణ

హైదరాబాదు, డిసెం 24

రేపట్లికుడేలాడు వంతెనకు రేపట్లికుడ్ గార్డెన్స్ కు మధ్యగా ట్రాఫిక్ జంక్షన్‌లో సర్దార్ వల్లభాయి పటేల్ కాంస్య విగ్రహం ఆవిష్కరించబడుతుంది.

మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఆవిష్కరించి ప్రారంభోపన్యాసం చేస్తారు. ఈ సమితి ప్రధాన గ్రామాలలోను గ్రామ రక్షణనిధి సమితులు కూడా యేర్పాటు చేయబడినవి.

ఈ నెల 16 వ తేదీన సర్వసత్తాక ప్రాతినిధిక రక్షణాలు వరకిర్యవహ విద్యార్థినులు టీ కొట్టును స్వాధీనం చేసుకొని రూ. 60) వేసారించారు.

తోపరేసెప్ బ్యాంకు గెస్టు హౌస్

రాజమండ్రిలో రాష్ట్రపవాకారశాఖ మంత్రిచే ప్రారంభోత్సవం

రాజమండ్రి, డిసెం 24

రాజమండ్రి కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు రూ 48 వేలు ఖర్చుతో యిక్కడ నిర్మించిన గెస్టుహౌస్‌ను రాష్ట్ర ఆర్థిక సహకార శాఖామంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యీ నెల 27 వ తారీఖు ప్రారంభోత్సవం చేస్తారు యిన్నారు అమలులోఉన్న నిబంధనలు తట్టాన్ని సవరించి పరిపాలనను రాష్ట్ర పభుత్వము పరిశీలిస్తున్నదని సహకార సంస్థలచట్టము సవరించబడితే సంస్థలు యెదురవుతున్న సమస్య పరిష్కారము కాగలదనీ పీలేస్తుతుందని సహకారోద్యమం అభివృద్ధి కావడానికి విలేకర్లతో అయన చెప్పారు. రాష్ట్రమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి యింకా మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో సహకార ఉద్యమము వ్యాప్తిలోకి రావడానికి కృషిచేసిన ప్రముఖ సహకారవాదులు కీర్తిశేషులు కళా వెంకట్రావు, డా॥ పాలంకి దేవి సుబ్రహ్మణ్యశాస్త్రి వంటివారి పేర్లు వారి సత్యవాదాయణ గారికృతులు పేర్కొని వారికి తోడ్పాటు అర్పించారు. అమరావతి కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ కాంతారావు పీఠాన్ని సహకార రంగంలో చేస్తున్నకృషిని ప్రస్తుతించారాయన.

తూర్పు గోదావరి జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి గెస్టుహౌస్ ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు.

బ్యాంకు ఉపాధ్యక్షులు శ్రీ తవ్వల వీరాస్వామి రాష్ట్రమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి బ్యాంకు తరపున మెమొరాండం సమర్పించారు.

వనపర్తి తాలూకాలో 150 వేల నిధి సేకరణకు నిర్ణయం

(మా ప్రత్యేక విలేకరి)
వనపర్తి, డిసెం 24

మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి తాలూకాలో ఒక లక్ష యేభై వేల రూపాయలు రక్షణ నిధికి వసూలు చేయాలని నిర్ణయమైంది.

వనపర్తిజిల్లాకు పొంత గ్రామాలమండి వారు తూమునై వెళ్లించు ప్రతిరూపాయి వన్నుకు పార్లదాలా తొప్పున వసూలు చేయాలని సమితి అధ్యక్షుడు శ్రీ యం. జగన్నాథరెడ్డి చేసినసూచనను సభ్యులు ఆమోదించారు. శ్రీ జగన్నాథరెడ్డి, తమతోటివారు కలిసి యింతవరకు కొన్ని గ్రామాలను కూడ వర్యటించారు.

వారంరోజులక్రితం యిచట జరిగిన బహిరంగసభలో సమితి అధ్యక్షుడు మి. కె. తదితరులు రక్షణనిధికి విరివిగా విరాళాలీయాలని పురప్రజలకు విజ్ఞప్తిచేశారు.

నిన్న వనపర్తి సమితి సభ్యులు, సమితి రక్షణనిధి సంఘసభ్యులు సమావేశమయ్యారు.

ఈ సమావేశానికి జిల్లాకలెక్టరు శ్రీ గులాం దస్తగీర్ ఖుర్షీద్, అధ్యక్షుడు శ్రీ రామరంగారావు హాజరయ్యారు. అనుకున్న ప్రకారము నిధిని పోగుచేయాలని సభ్యులందరు పరిగ్రహించారు. అప్పటి కప్పుడే సమావేశంలో రు. 1000వరకు రెండు రోజులలో విరాళాలు వస్తానని చేయబడినవి.

వనపర్తి సమితిప్రాంతంలో తేరిపోయిన మదనాపురం (వనపర్తిరోడ్డు) కాలువలో ప్రధాన వ్యాపార కేంద్రము అనగా అన్ని గ్రామాలకన్నా అధికముగా రక్షణనిధి సమాయిస్తే అవకాశముందని మార్కెటింగ్ సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి (రాజాపేట) తెలిపారు.

అడ్డాకుల సమితిసభ్యులు మి. వి. వెంకటరెడ్డి యింతవరకు ఒకవ్యక్తి గ్రామాలన్నిటిని సందర్శించారు. తిరిగి వారు అందులో కనీసం ఒకరోజు పాలా స్వల్ప కాలం లభించింది. అయినా నిర్ణీతముగా రు. 1000లు వసూలు కావాలని అధ్యక్షులు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ సమితి గ్రామాలు కొన్ని ఇంకా పర్యటించవలసి వున్నవి. ఈ సమితి ప్రధాన గ్రామాలలోను గ్రామ రక్షణనిధి సమితులు కూడ యేర్పాటు చేయబడినవి.

ఈ నెల 16 వ తేదీన సర్వసత్తాక ప్రాతినిధిక రక్షణాలు వరకిర్యవహ విద్యార్థినులు టీ కొట్టును స్వాధీనం చేసుకొని రూ. 60) వేసారించారు.

ఉపాధ్యాయ సంఘం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వనపర్తి సమితిశాఖ సమావేశము యీ నెల 16 వ శ్రీ యం. క్రిష్ణమాచారి అధ్యక్షతన జరిగింది.

శ్రీయుతులు యం. క్రిష్ణమాచారి అధ్యక్షుడుగాను, శ్రీ కాలకిష్టయ్య ఉపాధ్యక్షుడుగాను, ఎ. రామచెందర్ రావు కార్యదర్శిగాను యం. రామస్వామి సహాయ కార్యదర్శిగాను, గోవిందస్వామి కోశాధికారిగాను యీ సమావేశంలో యెన్నుకోబడ్డారు.

సమావేశారంభంలో శ్రీ సూర్యనారాయణ గత సంవత్సరం వివరిక సమర్పించారు.

చైనీయులపట్ల నేపా ప్రజల తిరుగుబాటు

మిక్కుటంగా వున్నదని శ్రీ పాడా వెల్లడి

హైదరాబాదు, డిసెం 24

అస్సాం, నేపా ప్రాంతాలలో ఇటీవల 2వారాలపాటు పర్యటించి తిరిగి వచ్చిన శ్రీ పాడా ఎం.పి. పాడా ఎం.పి. నిన్న యిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చైనా దురాక్రమణ జరిగే సమయంలో పరిపాలన రాష్ట్ర ప్రాంతములకు చెందిన యువతీ యువకులు శత్రువుల చేతుల్లోకి వారిని తిరోగమించే దశలోనే వున్నారన్నారు. అస్సాం, నేపా ప్రాంతాల్లో 16గురుయం.పి.లు పర్యటించారన్నారు ఈ ప్రాంతాలకు చెందిన వారిలో చైనీయుల పట్ల అపారమైన ద్వేషభావముస్థిరపడి దురాక్రమణ కారణముగా అక్కడి యువకులు తమ పల్లెలను విడచివెళ్లలేదని శ్రీ పాడా తెలియజేశారు. దురాక్రమణకు గురి అయి ప్రాంతాలలో నివసించేవారిని భారతీయులుగా ప్రవర్తించవద్దని చెప్పినప్పటికీ వారు అక్కడి నుంచి కదలకుండా నిలిచి వున్నారని అయన తెలిపారు. దేశములో జరుగుతున్న రక్షణ కృషి విషయాలను ఆ ప్రాంతాలవారికి తాము వివరించటం జరిగిందని శ్రీ పాడా చెప్పారు.

నేపా తరిగిన సమాచారు ప్రాంతాలలో కూడా పోలాలను గ్రామస్థులు చైనీయులకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఈ సమయములో కొంత ప్రదేశములు, స్థానికులు పూర్తి విధ్వంసానికి తరిగింపబడినవి. మిగతా యిన్నవారికి ప్రోత్సహించాలని శ్రీ పాడా వివరించారు.

నేపా (తరిగిన) ప్రాంతములోని కొన్ని విహారాలు చైనీయులు స్వయంగా ధ్వంసమైనట్లు తమ పరిశీలనలో తెలిసినట్లు శ్రీ పాడా పేర్కొన్నారు.

చదువును సంస్కృతిగా మలచుకోవాలి

బరోడాలో రాష్ట్రపతి ఉద్బోధ: భారతీయ విద్యాభవన్ పాఠశాలకు శంకుస్థాపన

బరోడా, డిసెం 24

మన దేశములో విద్యార్థులపై ఎటువంటి అదనపు ఆర్థిక భారాన్నీ రుద్దడము తనకు ఇష్టము లేదని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడిక్కడ పేర్కొన్నారు.

భారతీయ విద్యాభవన్ ఆధ్వర్యాన ఇక్కడ ప్రారంభించబడే ఒక పబ్లిక్ స్కూలుకు నేడు రాష్ట్రపతి శంకుస్థాపనోత్సవము జరిపారు. శంకుస్థాపనోత్సవం అనంతరం డా॥ రాధాకృష్ణన్ బరోడా కళాశాల కల్పించాలని కూడా భారతీయ సంస్కృతి పోషణార్థం యీ పాఠశాల నిర్మాణము చూపబడినదీ డా॥ రాధాకృష్ణన్ హెచ్చరించారు. భారతీయ విద్యాపద్ధతి దృష్టికలదిగా కలదిగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. ఆది విశ్వమీన దృక్పథం కలది అని డా॥ రాధాకృష్ణన్ పునరుద్ఘాటించారు. ఎన్నడూ మన సంస్కృతికూడా సంకుచితంగా లేదు. అది మహావాహినివలె కొత్త రక్తాలు తెచ్చినట్టివో నిలిచింది. మన సంస్కృతిలోని సాహిత్యం, శక్తి, మత్స్యం, ప్రజాస్వామ్యం, ఔదార్యాల వల్లనే మన మిన్నాళ్లు శక్తివంతంగా అస్తిత్వములో ఉన్నాయి అని డా॥ రాధాకృష్ణన్ తెలిపారు.

ఈనాడు కళకళాలు విశాలాలు పాడుతున్నాయి. వాటిని మనం పట్టించుకోవటంలేదు. ఎందుకంటే యీ విశాలాలు వర్ధతులు యీ వ్యవహారాలన్నీ మన సంస్కృతి మూల మాత్రాలు కావు. విజ్ఞానమేదైనా వాడకే మనర్థకర్థాన్ని ఉత్పన్నము చేయాలన్నదే భారతీయ సంస్కృతి మూలార్థకర్థం. విజ్ఞానం కేవలము నేర్చుకొని కడిగి వేసేరాదు; కేవలము మేధస్సుకు దెబ్బవేరాదు. ఆధ్యాత్మిక సముజ్జీవనత కూడా విజ్ఞానమువల్ల మనం పొందాలి. చదువుమ యీ రకమైనసంస్కృతిగా మలుచుకొనేవారి వాడు తమకు విశ్వంవశమే అవుతుంది అని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఉద్బోధించారు.

వేదాలు అధారు చేయాలనీ మేధస్సు నందివలదాను చెప్పినదనీ మన వారసత్వాన్నంతా ఈ పేరాలు ఒక్క మన దేశంలో వే కాయుటలాయనీ వారు భావించలేదు. ఋషులు, అర్యులు, మ్లేచ్ఛులు కూడా ఉన్నత తాత్వపొందిన వారిలో ఉన్నారని వారు భావించారు. భగవద్భక్తియు పొందేప్పుడు మానవుల్లో ఎట్టి శేదాలూ కావులేదు అని అదే మానవ లక్ష్యమనీ డా॥ రాధాకృష్ణన్ ప్రస్తావించారు.

భారతీయ విద్యాభవన్ అధ్యక్షులు శ్రీ కె. ఎం. మున్షీ స్వాగతోపన్యాసమిచ్చారు. దేశమంతటా ఒకేపద్ధతి విద్యను అందజేసే లక్ష్యముతో భారతీయ విద్యాభవన్ కృషి కొనసాగుతున్నదనీ ఆ లక్ష్యముతోనే పర్యాటన చేస్తున్న పాఠశాలల్లో యిది 52 వ దని శ్రీ మున్షీ తెలిపారు.

—

శాంతినికేతన్‌కు ప్రధాని శ్రీ నెహ్రూ రాక

విశ్వభారతి

దేశరక్షణకై శిక్షణ కేంద్రం

రాష్ట్ర భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యమున నగరంలో

హైదరాబాదు, డిసెం 24

దేశ రక్షణ కార్యక్రమమునకయి తయారుచేయబడిన సత్తసూత్రప్రణాళికలోని ఐదవ అంశం మేరకు డిసెంబరు 25నుండి జనవరి 8 వరకు భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యమున హైదరాబాదు వద్ద దేశరక్షణ కార్యకలాపాల శిక్షణ కేంద్రమును నడుపుటకు తగు ఏర్పాట్లు చేయబడుచున్నవి.

ఇహమ్నుమానవద్ద మార్క్స్ కాంప్లెక్సులో జరిగే యీ శిబిరానికి ఆర్. టి.సి అధ్యక్షుడు వైస్ అడ్మిరల్ కటారి ప్రారంభోత్సవము జరుపుతారు, డా॥ మూర్తుల రామకృష్ణరావు అధ్యక్షత వహిస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల నుండియు వచ్చు ప్రతినిధులకు ఈ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి ఆర్. సుల్తాన్ పర్యవేక్షణ క్రింద దేశభద్రతకు పౌరరక్షణకు సంబంధించిన వివిధ అంశములలో శిక్షణ ఇవ్వబడుతుంది. శిక్షణ కాలము పూర్తి అయిన తర్వాత వీరు తమ తమ జిల్లాలలో యిటువంటి శిక్షణ కేంద్రాలను నిర్వహించుచూ 1963 మార్చి మాసాంతమునకు భారత్ సేవక్ సమాజ్ నిధి యము ప్రచారము దేశములో ఏడు లేక అంతకంటే ఎక్కువ మందితో కూడిన భారత్ సేవకుల దళమును నిర్మించగలరు. ఢిల్లీలో శిక్షణపొందివచ్చిన శ్రీ కృష్ణమాచారి గారు శిక్షణపర్యాట్లను కొనసాగించుచున్నారు.

1963 జనవరి మొదటివారం నుండి దేశరక్షణార్థమని రాష్ట్ర వ్యాపితంగా కొనసాగించుటకు ప్రదేశ్ భారత్ సేవక్ సమాజ్ అధ్యక్షులు శ్రీ మందుముల నరసింగరావు (మాజీ మంత్రి) తివారి కృషిని పటుపుచున్నారు.

నగరానికి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ఆగమనం

హైదరాబాదు, డిసెం 24

నిన్న సాయంత్రము నగరంలో జరిగిన వివిధ సాంఘిక, సాంస్కృతిక ప్రతినిధుల సమావేశంలో కేంద్రసాంస్కృతిక వ్యవహారములు, శాస్త్రీయ పరిశోధనశాఖమంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీరుకు స్వాగతమిచ్చుటకు ప్రముఖులసంఘం శ్రీ యూనస్ సలీం అధ్యక్షతన ఏర్పాటయినది. ప్రొఫెసర్ కబీర్ డిసెంబరు 26, 27 తేదిలలో రాజధానిలోని వివిధ కార్యక్రమములలో పాల్గొనవున్నారు.

26వ తేది శిక్షకబీర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్, అఖిల భారత శాస్త్రలోధపాధ్యాయుల సమావేశంలో ప్రసంగించిన విమ్మట బహదూర్ పాఠశాలపర్, మిలాద్నున్నబి ఉత్సవములలో పాల్గొంటారు. డిసెంబరు 27న ఆంధ్రప్రదేశ్ యువసంఘపు సంస్థ ఆధ్వర్యమున వై.ఎం.సి.ఎలో సాయంత్రము 5-30 గంటలకు ఏర్పాటు చేయబడిన బహిరంగసభలో శ్రీ హుమాయూన్ కబీరు ప్రసంగిస్తారు. సత్రకు న్యాయ సమాచారశాఖలనుండి శ్రీ వి.సి.నరసింహారావు అధ్యక్షత వహిస్తారు

మేకప్ ఆర్టిస్టు శ్రీ రామచంద్రరావు మృతి

విజయవాడ, డిసెం 24

ఆంధ్ర విశ్వవిద్యాలయ (థియేటర్సు) నాటక కళ శాఖలో మేకప్ ఆర్టిస్టుగా పనిచేస్తున్న శ్రీ మేకప్ రామచంద్రరావు యీ నెల 9 ఉదయం విశ్వవిద్యాలయ వైద్యశాలలో మృతి చెందారు శ్రీ రామచంద్రరావుగారి భౌతికకాయమును యీ నెల 20 న రైలులో యిక్కడకు తీసుకురాబడి దహనక్రియ జరుపబడినది. శ్రీ రామచంద్రరావుగారికి పదిమంది తొమ్మండుగురు సంతానము కలరు.

శ్రీ రామచంద్రరావుగారు ఆంధ్ర దేశములో పేరుపొందిన మేకప్ ఆర్టిస్టు మాత్రమేగాక నటుడు, నాటక దర్శకుడు కూడ.

కలవకోపుల వేలం ప్రకటన

డివిజనల్ ఆటవికశాఖ కార్యాలయము, కరీంనగరం.

పబ్లిక్ జనులకు తెల్యపరచునదేమనగా డివిజనల్ ఆటవికశాఖ కరీంనగరపు యొక్క కలవకోపుల వేలం తేది 28, 29 డిసెంబర్ 1962 ఉదయం గం॥ 11 లకు డివిజనల్ ఆటవికశాఖ కార్యాలయం కరీంనగరంలో జరుగగలదు. అవసరముగలవారలు పై తేదీలయందు వేలంలో పాల్గొనగలరు. అవసరమైన నిబంధనలు మా కార్యాలయం నుండి తెప్పించుకోవచ్చును.

టి. వి. రంగరాజన్
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
కరీంనగరం.

నేటి రాత్రి నేటి రాత్రి

మహబూబ్ ప్రొడక్షన్స్ (ప్రయివేట్) లిమిటెడ్ సమర్పించు:

సన్ ఆఫ్ ఇండియా

టెక్నికలర్ ప్రింటు - గేవాకలర్ అండ్ స్కోప్ చిత్రం

దర్శకత్వం: మహబూబ్. సంగీతం: నౌషాద్.

ప్యాలెస్-హైదరాబాద్ అజంతా-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు లిబర్టీ- నాందేడ్.

ఫ్రీ పాసులు ఏమాత్రం చెల్లవు

—కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్.

18వ సంయుక్త వారం!

విశాల్ ప్రొడక్షన్స్ వారి:

మదనకామరాజు కథ (తెలుగు)

నా: శాంతారావు, రాజశ్రీ, సత్యనారాయణ, రాజబాబు, మీనాకుమారి.

రాహత్ రీగల్ నూర్‌మహల్

ముషీరాబాద్. హైదరాబాద్. అంబర్‌పేట్.

ఆటలు: 2.45, 6-30 మరియు 9-30.

8వ వారం! శ్రీ ప్రభాత్- నిజామాబాద్

—పూర్ణాపిక్చర్స్ విడుదల.

6వ సంయుక్త వారం

పద్మిని పిక్చర్స్ (మద్రాసు) సమర్పించు:

దిల్ తేరా దీవాన

దర్శకత్వం: వి. ఆర్. పంతులు. సంగీతం:- శంకర్ జైకిషన్.

నా: సమ్మీళకపూర్, నళినీవిజ, మహమూద్, సుజాతలోలె, పాణి, ఓంప్రకాష్.

జమ్ అండ్ & అలంకార్

(పరేడ్‌గ్రౌండ్సు) హైదరాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

ఉచిత ప్రవేశములు లేవు.

నగరంలో ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్

కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రారంభించే సూచన

హైదరాబాద్, డిసెం 24

అఖిలభారత పారిశ్రామిక వస్తు ప్రదర్శనం వచ్చేనెల 1 వ తేదీనుంచి జరుగుతుంది. కేంద్ర ఆహార వ్యవసాయశాఖల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ యీ ప్రదర్శనాన్ని ప్రారంభించుటకు అంగీకరించారు ఈ ఎగ్జిబిషన్‌లో 12 వందలకు పైగా స్టాల్స్ ఏర్పాటు చేయబడుతాయి. వీటిలో అల్విన్ మెటల్ వర్క్సు, సిల్కు, ఉస్మాన్ సాహిమిల్స్, జబీర్ సుల్తాన్ టుబాకో కంపెనీ, శ్రీకాకాళయిల్ మిల్స్, నిజాం సుగర్ ఫ్యాక్టరీకి చెందిన స్టాల్స్ చేరివుంటవని తెలుస్తున్నది

రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు చెందిన స్టాల్స్‌కూడా వుంటాయి. కేంద్ర ప్రభుత్వ శాఖలకుకూడా యీ సంవత్సరంకూడ తమ స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తాయి. ఎగ్జిబిషన్ నడిచేరోజులలో దేశరక్షణ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ప్రేక్షకులకు అందచేయుటకు ఎగ్జిబిషన్ సొసైటీ నిశ్చయించింది. రక్షణనిధి విరాళాలు పోగుచేయుటకు కావలసిన ఏర్పాట్లనుకూడ ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు చేస్తున్నారు.

ఎగ్జిబిషన్ (అవరణ)లోని కీలక ప్రాంతాలలో రక్షణ కార్యకలాపాలకు సంబంధించిన ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయబడతాయి. యుద్ధరంగంలో పనిచేయు భారత సైనికులకు కావుకగాయిర్చే ఆహార పదార్థాలు పాత మాగజైన్లు దుస్తులు సేకరించుటకు, వైర్లెస్ ఆపరేటర్లు, మెకానిక్కులు ఫిట్టర్లు డ్రైవర్లు యుద్ధములో పనిచేయు వారిని రిక్రూట్ చేసుకొనుటకు రక్షణ అవసరాలకు సంబంధించిన సమాచారము తెలుపుటకు విడివిడిగా స్టాల్స్ వుంటవి. రక్షణ ప్రచారానికి సంబంధించిన వివరాలు ప్రదర్శించబడుతాయి, పౌరరక్షణకు అవసరమయ్యే అంశాలు గురించి ప్రచారం: ఎన్. సి. సి. ఎ. సి. సి. దళాలలోచేరేవారిని ప్రోత్సహించుటకు రక్షణనిధి వసూళ్లు మొదలైన పని నిర్వహించబడతాయి. భారతదేశ ఉత్తర సరిహద్దులలో చైనా దాడి చేసిన స్థలాలు మన సైనికులు వీరోచితంగా పోరాడిన ప్రాంతాలుగుర్తించబడ్డ పెద్దమ్యాపులఖిట ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించబడుతుంది. ఎగ్జిబిషన్ నిధులముంచి రూ 25 వేలు రక్షణనిధికి విరాళము యివ్వడానికి ఎగ్జిబిషన్ కమిటీ పూనుకొన్నది. ఎగ్జిబిషన్ అవరణలో జరిగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలద్వారా వచ్చే ఆదాయాన్ని రక్షణనిధికి ఇమకట్టేందుకు నిశ్చయించింది.

భారతఉన్నత పాఠశాల శిక్షాసమితి కార్యవర్గం

హైదరాబాద్, డిసెం 24

భారత ఉన్నత పాఠశాల శిక్షా సంస్థ వార్షిక ఎన్నికలు ఈనెల 16 న శ్రీ ఆర్. కిష్టయ్య అధ్యక్షతలో జరిగింది. తరువాత కిందివారు కార్యనిర్వాహక సభ్యులు ఎన్నికయ్యారు:

అధ్యక్షులు శ్రీ జి.ఆర్. నరసింహారావు, ఉపాధ్యక్షులు వి. కిష్టయ్య, కార్యదర్శి ఎ. గోపాలరావు, సహాయ కార్యదర్శి వి. బాలాజి, సాహిత్యఆర్గనైజర్ డి.రాజేశ్వర్ రావు, సాంస్కృతిక ఆర్గనైజర్ పి. శ్రీ హరి రావు, ఆటల ఆర్గనైజర్ వి. రామాంజయ్య, పత్రికా ఆర్గనైజర్ వెంకట రావు, కోశాధ్యక్షుడు వి. తుల్జారాం.

సభ్యులు: డి. యాదగిరిరావు, జి. నరసింగరావు, గౌరీ శంకర్, యస్. రామచంద్ర రావు, వి. రామచందర్ రావు, బాబులాల్, టి. విశ్వబాధం, జి. పద్మారావు, ప్రేమ్‌చంద్.

ఆవురుపల్లిలో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము

ఆమనగల్, డిసెం 24

పంచాయతీ సమితి ఆధ్వర్యమున ఆవురుపల్లి గ్రామమున ది 14 నుండి గ్రామ సహాయకుల శిక్షణ శిబిరము యేర్పాటు చేసి పరిసరములనుండి వచ్చిన (62) మంది సహాయకులకు శిక్షణ నొసంగబడినది. మారిన వ్యవసాయ పద్ధతులు; పంచాయతీ వ్యవస్థ సహకారముపకుగాదాభివృద్ధి; కుటీర పరిశ్రమలు, సంఘ విద్య శ్రీ సంక్షేమము గురించిన చర్చలు. శ్రీయుతులు వి. వి. రావు, ఖయ్యూమ్, షేఖ్ ఇమాం, జానీక్, డి. యస్. శాస్త్రి, వి. విశ్వం మరియు లూర్థమ్మగారులచే జరుపబడినవి. శ్రీమతి సీతా మహాలక్ష్మిగారి ఇజాయిల్ గారలు మాతా శిశు సంక్షేమము మరియు కుటుంబ నియంత్రణము గురించి. ప్రదర్శనలు శ్రీ బసయ్య గ్రామ సేవకులు ఏర్పరచిరి. శ్రీ రామకృష్ణారావు శిక్షణ వ్యవస్థేతణ జరుపగా శ్రీ వేంకట రెడ్డి, సర్పంచ్ శిక్షణలకు కృతజ్ఞతలు తెలియజేస్తిరి.

అమెరికన్ సైనిక సిబ్బంది ప్రాణదాతలకు సత్కారం

మద్రాసు, డిసెంబరు 24

ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రంలో సెప్టెంబరు 24 వతేదీ ఫ్లయింగ్ టైగర్ విమానం కూలిపోయినప్పుడు బ్రతికి బయటపడిన 43 మందిని అత్యంత "సాహసోపేతంగా" రక్షించినందుకు స్విస్ సామగ్రి నౌక నెలెరినా కాప్టెనుకూ సిబ్బందికీ ఈ నెల 20 న అమెరికన్ కాన్సుల్ జనరల్ రాబర్ట్ అమన్ డబ్ల్యు. సైమన్స్ 29 బహుమాన స్యాకెట్లను ఇచ్చారు. "ప్రాణాపాయ స్థితిలోఉన్న మా సిబ్బంది దీనాలాపాలువిన్న తక్షణం ఎంతో చాకచక్యంగా" వారిని రక్షించినందుకు యూరప్‌లో అమెరికన్ నౌకాసేనాధికారి ఆ బహుమానాలు పంపించారు. కూలిపోయిన ఆ విమానంలో అమెరికన్ సైనిక సిబ్బంది వారి కుటుంబీకులు ఉన్నారు.

ఆ నౌకలో ఈ మధ్యాహ్నం డాక్టర్ సైమన్స్ నౌక కెప్టెన్ డొమినగో లుగ్గికి ఆ బహుమానాలు అందించారు. ఆ బహుమాన ప్రదానోత్సవంలో నెలెరినా అధికార్లతోపాటు మద్రాసులో స్విస్ కాన్సులర్ శ్రీ డి. రెజివాల్డు వాల్టర్, శ్రీ మతి సైమన్స్, మద్రాసులో అమెరికా కాన్సులేట్ జనరల్ ఆర్థిక శాఖాధికారి విలియమ్ సి. వెనో కూడా ఉన్నారు.

పి. ఎల్. 480 కార్యక్రమం క్రింద అమెరికాలోని లేక్ చార్లెవ్ (లూసియానా)నుంచి తెచ్చిన 6000 టన్నుల అమెరికన్ బియ్యాన్ని ఆ నెలెరినా నౌక మద్రాసులో దిగుబడి చేస్తున్నది.

బహుమాన ప్రదాన సందర్భంలో డాక్టర్ సైమన్స్ ఇలా అన్నారు:

"హతశేషులను మీరు రక్షించిన లేకుండా రక్షించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతాభినందనలను మీరిదివరకే అందుకొన్నారు. వారిని రక్షించిన చోటునుంచి ఆస్పెరుకు మీ నెలెరినా నౌకా యాత్ర మీ అందరకూ చిరస్మరణీయంగా ఉండిపోతుంది"

"విమానం కూలినకోట మహాసముద్రం అల్లకల్లోలముగా ఉంది. కొంచెం హానబల్లుకూడా పడుతున్నది. అక్కడ చిన్న తుఫానుగా కూడా ఉన్నదని బ్రిటిష్ నౌకాదళం వర్ణించింది. అలాంటి పరిస్థితులలో హతశేషులను రక్షించటానికి పంపబడిన ద్విచరవిమానం దిగడం అసంభవం. ఈ విమానాలలో ఒకటిఇలా నివేదించింది: "ప్రతికి బయట పడినవారిని పెలెరినా రక్షించటం మేం చూచాం. సముద్రం క్షోభతముగా ఉండటముచే ఆ నౌక యెంతో కష్టానికిలోనై వారిని చేరుకోగల్గింది". "అవత్కార సమయములో ఉన్నవారిని వెనువెంటనే యెంతో సామర్థ్యంగా రక్షించినదని అమెరికన్ పై నిరదళం వారు వర్ణించారు. సముద్రయానంచేసే వారి మహత్తర సంప్రదాయాలకుఅనుగుణంగా పెలెరినా నౌకా సిబ్బంది ఎంతోకష్టాలకులోనై తమరక్షణచేసింది".

ఆ బహుమానాల్లో మొత్తం 1000 డాలర్ల చెక్కులు, పతకాలు, ఫోటోగ్రాఫులు ఉన్నవి. "వీరోచిత రక్షణ చర్యకు పెలెరినా నౌకా శాస్త్రైప్ సిబ్బందిని కృతజ్ఞతా పూర్వకంగా అభినందిస్తూ అమెరికన్ విమానదళము ఒక ఫలకాన్ని ఆ నౌకకు అంతకు ముందు బహూకరించింది.

తూర్పుఇండియా ఉపయోగార్థం 6,500 టన్నుల బియ్యాన్ని పెలెరినా నౌక కలకత్తాలో దిగుబడి చేస్తుంది. విమానం కూలిపోయిన సమయములో ఆ 404 అడుగుల పొడవుగల తెల్లని నౌక పోర్టు చర్చిల్ (కెనడా) నుంచి అంస్టెర్డుకు ధాన్యం చేరవేస్తున్నది.

శ్రీంద్ర భూమి తనఖా బ్యాంకు

ఎన్నికయిన డైరెక్టర్ల పేర్లు

(మా. వి.)

హైదరాబాద్, డిసెం 24

ఆంధ్ర ప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు డైరెక్టర్ల ఎన్నికలు నిన్న జరిగినవి.

ఈ దిగువవారు ఆయా జిల్లాల నుంచి ఎన్నికైనారు. శ్రీ కె. జనార్దన్ రెడ్డి (మహబూబ్‌నగర్) కె. వెంకట రాంరావు (నల్లగొండ) కిషన్ రావు (హైదరాబాద్) రాంచంద్రారెడ్డి (వరంగల్లు) వెంకటప్పయ్య (ఖమ్మం) దొంతులూరి కృష్ణమూర్తి (శ్రీకాకుళం) సీతారామరాజు (విశాఖపట్నం) వి. వెంకటరత్నం (కృష్ణా) కె. వెంగళ రెడ్డి (గుంటూరు) కె. పి. బాగిరెడ్డి (అనంతపూరు) వి. టి. వీరరెడ్డి (కడప)లు ఏకగ్రీవముగా ఎన్నికైనారు. శ్రీ ఎ. నర్సింహా రెడ్డి (మెదక్) కాళిదాస్ రావు సుత్తాఫల్ ఆర్ (నిజామాబాదు) బి. ఆర్. దేశ్‌పాండె (ఆదిలాబాదు) ఆగారెడ్డి (కరీంనగర్) అప్పారావు (ఉత్తర గోదావరి) వి. యస్. రావు (పెద్ద గోదావరి) బి. రామారెడ్డి (నెల్లూరు) శ్రీనివాస్ రెడ్డి (చిత్తూరు) యస్. వెంకట సుబ్బయ్య (కర్నూలు)లు ఎన్నికలలో గెలిచినారు.

అవాంతర పరిస్థితిలో విద్యుత్ పరిశ్రమ

విద్యుత్ సంస్థల ఫెడరేషన్ సమావేశములో కేంద్రమంత్రి ప్రసంగం

బొంబాయి, డిసెంబర్ 24

గతవారాంతములోబొంబాయిలో విద్యుత్ సంస్థల ఫెడరేషన్ వార్షిక సమావేశములో ప్రసంగిస్తూ కేంద్ర ఇరిగేషన్, విద్యుత్తు మంత్రి శ్రీహాఫీజ్ మహ్మద్ ఇబ్రహీం, ప్రస్తుత అవాంతర పరిస్థితిలో విద్యుత్ పరిశ్రమ ప్రముఖ పాత్ర వహించాల్సి ఉందని అన్నారు.

"మన పరిశ్రమలన్నిటికి విద్యుత్తు ప్రాణప్రదకరమైంది. దేశము ముఖ్యావసరాలను తీర్చగలుటలకై విద్యుత్తును పీలైనంత పొదుపుగా వాడుకుంటూ విద్యుత్తు ఉత్పత్తిని పీలైనంత పెంచడానికి అన్ని విధాలా కృషిచేయడము అవసరం" దేశములోని విద్యుత్తు సంస్థలన్నీ ఈవరకే పూనుకోగలవని ఆశిస్తున్నానని విశ్వాసము ప్రకటించారు.

విద్యుత్తు పరిశ్రమ ప్రతిపాదించిన లోక్కెలలో న్యాయమైన వాటినన్నిటినీ విరవేర్చాలని మా అభిమతము, ఇందు నిమిత్తము నామ శిక్షణశాఖ ఒక సవరణ బిల్లును తయారు చేస్తోంది (బిల్లును పార్లమెంటు ఎజెండా సమావేశములో ప్రవేశ పెట్టటము జరుగుతుంది. లైసెన్సుదారులు విద్యుత్తు అభివృద్ధికి కావలసిన పెట్టుబడిని సంపాదించడానికీ, తమ ప్రాంతాలలో విద్యుత్తుకు ఏర్పడుతున్న గిరాకీని తీర్చడానికీ యీ సవరణ బిల్లు అవకాశం కలిపించగలదని ఆశిస్తున్నాను అని ఆయన అన్నారు.

దిగుమతి లైసెన్సులు విదేశీద్రవ్యం మంజూరు విషయంలో ఏర్పడుతున్న చిక్కులు, జాప్యం గురించి పడుతున్న ఆందోళనను తాము గమనించానంటూ హాఫీజ్ మహ్మద్ ఇబ్రహీం విజ్ఞానికి విద్యుత్తు పరిశ్రమ అభివృద్ధికి మన ప్రణాళికలో అత్యధిక ప్రాధాన్యము ఇవ్వడం జరుగుతోందని పరిమితంగా ఉన్న మన విదేశీ ద్రవ్యాన్ని మనకు లభించే పరపతిని ఎక్కువగా ఇందులోపమే వినియోగిస్తున్నామని దిగుమతి లైసెన్సులు విదేశీ ద్రవ్యము మంజూరు విషయములో కాలహరణం లేకుండా చేయాలనే కోరుతున్నాను. లైసెన్సు దారుల కర్మాగారాల సరఫరకు విడిభాగాలకు కావలసిన విదేశీ ద్రవ్యాన్ని అందచేసే కార్యక్రమాన్ని అరిగేషన్, విద్యుత్తుశాఖ ఆలోచిస్తోందని ఈ విషయములో త్వరలోనే నిర్ణయం జరుగవచ్చునని అన్నారు.

మున్ముందు విద్యుత్తుకు ఏర్పడగల గిరాకీ విషయమై చేస్తున్న అంచనాలు తప్పుగా అవసరమైన దానికంటే తక్కువగా ఉంటున్నాయని పేర్కొన బడింది. ఇరిగేషన్ మంత్రిత్వశాఖ ఈ అంచనాల విషయం కొంతకాలముగా పరిశీలిస్తోంది. దేశములో దీర్ఘకాలిక విద్యుత్తు అవసరాల సర్వేను నిర్వహించడానికి స్వదేశీ, విదేశీ నిపుణులతో కూడిన ఒకసంఘం న్యూఢిల్లీలో కొద్దిరోజులలో సమావేశము కాబోతోంది. సంఘమువచ్చే 15 లేక 25 సంవత్సరాలకు సంబంధించిన దీర్ఘకాలిక సర్వే జరుపుతుంది. మన అవసరాలకు తగిన మరింత వాస్తవికమైన విద్యుత్తు అభివృద్ధి కార్యక్రమాన్ని యీసర్వే ఆధారముగా త్వరలో రూపొందించడానికి వీలౌతుందని ఆశిస్తున్నాను అని ఆయన తెలిపారు.

దేవరకొండ ఉపాధ్యాయుల ఆదర్శం

దేవరకొండ, డిసెంబర్ 24

స్థానిక కేంద్ర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీయుతులు పి. పద్మరుప్రసాద్, సయ్యద్ హుసేన్ ఆత్యవసర పరిస్థితులు సమసిపోయే వరకు ప్రతినెలా (2) రూపాయలు జాతీయ రక్షణనిధికి ఇస్తామని యిటీవల ఇక్కడ ప్రకటించారు.

స్థానిక జానియర్ లేక్ పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ పి. జంగారెడ్డి అత్యవసర పరిస్థితులు సమసిపోయే వరకు ప్రతినెలా (8) రూపాయలు జాతీయ రక్షణనిధికి ఇస్తానని ప్రకటించారు.

స్థానిక ప్రాథమికపాఠశాల పశాన్ వాడి విద్యార్థులు (26) రూపాయలు జాతీయ రక్షణనిధికి ఢిల్లీ కిపంపారు.

కామారెడ్డి పురపాలక సంఘ ఎన్నికలు

(మా. వి.)

కామారెడ్డి, డిసెం 24

కామారెడ్డి పురపాలక సంఘ అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు ఈ నెల 13వ తేదీన ఆర్. డి. ఓ గారి ఆధ్వర్యములో జరుగనున్నవి.

శ్రీ జి. గంగా గౌడు అధ్యక్షులుగా వి. బాలయ్య ఉపాధ్యక్షుడుగా ఎన్నుకోబడినారు. వీరిద్దరు మాదా వెంకటయ్య తరఫున పోటీ చేసిన వారు డా॥ నర్సాగౌడు యస్. శివన్న పోటీ చేయగా ఒక్కొక్క ఓటు తేడాలో ఓడి పోయినారు.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

డిసెంబర్ 26 బుధవారం

ఉ॥ 6-30 సుప్రభాత్ (విజయవాడ నుండి రిలే), 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని, వేకాంతసేవ, 7-00 శె-వా, 7-15 నేటి విశేషం, 7-20 సంగీత శిక్షణ, 7-30 హిందూస్థాని సంగీత శిక్షణ: రాగ్ బహార్, 7-45 కుమార్ విస్సే: ఖయాల్, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఎమ్. సీతారామాంజనేయారి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11.40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు(ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళాసమాజం స్త్రీల కార్యక్రమం, 1-30 కుమార్ విస్సే: ఖయాల్, 1-50 శె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 3-10 ఉ-వా, 2-30 హైదరాబాద్ బి వలె, 2-50 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ లోకలకు, 7-00 శె-వా, 7-15 ఆరాన్ వర్మాన్, 7-30 హైదరాబాద్ బి వలె, 8-55 నేటి అంశం, ఢిల్లీనుంచి రిలే, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-45 సుగమ్ సంగీత్, 10-0 కుమార్ విస్సే: ఖయాల్, 10-30 హైదరాబాద్ బి వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 వయోలిన్: నిలయ విద్వాంసుడు, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన ఎం. సీతారామాంజనేయారి, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 శె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంగీతోత్సవము (మద్రాసునుండి రిలే), 9-00 అం-వా 9-15 శాస్త్రీయ సంగీతం, ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి, 9-30 సంగీతోత్సవము (ముంబాయ్ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, తిరుప్పావై: ఎమ్. బాలమురళీకృష్ణ, పప్పవది: ఎస్. గోపాలరత్నం, 6-35 ప్రసార తరంగిణి, 6-45 భక్తి రంజని, (హైదరాబాద్ నుండి రిలే). 7-00 శె-వా, 7-15 నేటి విశేషం, 7-20 సంగీత శిక్షణ, 7-30 అలత్తూర్ సోదరులు, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాద్ వలె, 9-00 వార్తా సమీక్ష, 9-05 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండిరిలే), 12-10 జానపదగేయాలు. పెండ్లి పాటలు, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం (హైదరాబాదు నుండి రిలే), 1-30 మణిమాల, వివిన్న ప్రాంతముల సంగీతము, 1-50 శె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థులకార్యక్రమం, 7-00 శె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంగీతోత్సవము (మద్రాస్ నుండిరిలే) 8-30 ఢిల్లీనుంచి రిలే, 8-40 విరామ సంగీతం, 8-55 నేటి అంశం, 9-00 అం-వా, 9-15 లలిత సంగీతము: ఎమ్.వి. నాగరాజు, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 సంగీతోత్సవం (మద్రాసు నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

అమెరికాలో రష్యన్ భాషాధ్యయనం

న్యూయార్కు, డిసెం 24

న్యూయార్కులో రష్యన్ భాషాధ్యయనం చేస్తున్న విద్యార్థుల సంఖ్య గత సంవత్సరపు సంఖ్యతో పోల్చితే 41 శాతం అధికమయింది. ఇప్పుడు న్యూయార్కు నగరంలో వాల్టు పాఠశాలల్లో రష్యన్ భాష బోధింపబడుతున్నది.

సుశిక్షిత సాయుధ సేనా వాహిని నిర్మాణం

భారతదేశ ప్రధాన కర్తవ్యమని రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ ప్రకటన

బొంబాయి, డిసెం 24

సంపూర్ణముగా నవీన మారణాయుధాలతో సుసంపన్నమై సుశిక్షితమయిన బలమయిన సేనా వాహినిని సిద్ధపరచుకోడమే యీనాడు భారత దేశపు ప్రధాన కర్తవ్యమని కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ అన్నారు.

ఈ లక్ష్యసాధనకు రెండుమూడేళ్ళు పట్టవచ్చు. ఒకసారి విన్నదెబ్బ మళ్ళీ తినడానికి గాని ఇక లేవర్యాగా ఉండడానికి గాని ఇండియా సిద్ధంగా లేదని శ్రీ చ్యవన్ అన్నారు.

నగర రక్షణసమితి అధ్యర్యాన శివాజీ పార్కులో నిన్న సాయంత్రం జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ కేంద్ర రక్షణమంత్రి శ్రీ చ్యవన్ లేవర్యాగా ఉన్నందుకు ఇండియా ఒకసారి గుణపాఠం పొందింది అని అన్నారు.

పెరల్ హార్బర్ సంఘటనతో అమెరికాకు గుణపాఠం లభించింది. డన్‌కర్క్ వ్యవహారముతో బ్రిటన్ కళ్ళుతెరిచింది ఆత్మ గౌరవముగల ఏ జాతీ ఒకసారి జరిగిన పొరపాటును మళ్ళీ జరుగనివ్వదు. అందువల్ల భారతదేశం నిర్విరామంగా శ్రమించి బలపత్తరమయిన నవీన సాయుధ సుసజ్జితమయిన సేనను సృష్టించుకుంటుందని శ్రీ చ్యవన్ తెలిపారు.

చైనా వారి తప్పు అంచనాలు

జామైకన్ దినపత్రిక వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెం 24

జమైకాలోని ప్రఖ్యాత పత్రిక "డెయిలీ గ్లీనర్" చైనా వారియుద్ధ విరమణ "బలంపుంజుకొని, ఆక్రమించిన ప్రాంతాలను విముక్తిచేసిన పమ్మగడ అని వ్యాఖ్యానించింది.

అకస్మాత్తుగా ఉత్పన్నమయిన గల కారణాలను విమర్శిస్తూ అవత్రికయిలా వ్రాసింది: "మెరవు తీగలాగ చైనీయులు ముందుకు పురోగమించినప్పటికి వారు భారతదేశంతో దీర్ఘకాల యుద్ధానికి తమ ఆర్థిక వ్యవస్థ తట్టుకోలేదని గ్రహించాలి. రెండవ విషయమేమంటే చైనా - రష్యాల మధ్య సంబంధాలు చెడిపోయి వుండటంతో, శక్తిమంతులైన తన స్నేహితులనుండి వేరయినట్టయిందని చైనా పెట్టుకున్న ఆశలు నిరాశలవుతాయి. మూడవ విషయం, చైనా యింకా విజయపరంపరలను పొందుతున్నట్లయితే పాశ్చాత్య దేశాలలో ఆగ్నేయ రాజ్యాలు భారతదేశానికి కొద్దిగా ఆయుధాలను సప్

మెసర్స్ కళ్ళు సూర్యనారాయణ
కమీషన్ ఏజంటు ఉస్మానిగంజ్
ఫోన్ నెం 4113
హైదరాబాద్, డిసెం 24
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోల గ్రాములు)	
పాతకుంకుడు బియ్యం	48.00 56.50
గుండ్లు	49.00 59.00
నెం. 19 నెంబర్లు	48.00 54.00
దొడ్డుబియ్యం	45.00 48.00
జవంగి	44.00 49.00
వానకాలాలు	48.00 54.00
అంగారుతీగెలు	62.00 64.00
గొట్టెబియ్యం	40.00 48.00
24 నెంబర్లు	64.00 66.00
ఎస్. టి. టి. బియ్యం	62.00 64.00
పాండ్లు	18.00 66.00
వరంగల్ పాండ్లు	55.00 75.00
కుసుమబియ్యం	57.00 59.00
పప్పుతొన్నలు	85.00 87.00
పట్టితొన్నలు	88.00 42.25
తెల్లతొన్నలు	54.00 80.00
నువ్వు	158.00 160.00
కందులు పెద్దవి	48.00 52.00
కందులు చిన్నవి	45.00 49.00
మినుములు	81.00 86.00
పెసలు	50.00 52.00
పెసలు	48.00 49.50
ఉలవలు	87.00 89.75
శెనగలు	64.00 68.00
మిరపకాయలు	150.00 278.00
చింతపండు	80.00 118.00
పుల్లిగడ్డ	18.00 25.00
దొడ్లిగడ్డ	100.00 112.00
తెల్లనువ్వులు	90.00 110.00
ఆముదాలు	53.00 53.00
ధనియాలు	89.00 52.00
కుసుమలు	55.00 60.00
ఇలాతిపల్కు పెద్దది	88.00 90.00
ఇలాతిపల్కు చిన్నది	66.00 70.00
ఆవ్ సిగోధుమలు	64.00 72.00
ఆవ్ బతి గోధుమలు	50.00 58.00
పత్తిగింజలు	87.00 89.00
కందిపప్పు పెద్దది	72.00 75.00
కందిపప్పుచిన్నది	68.00 70.00
పెసరపప్పు	52.00 60.00
మినుపప్పు	87.000 90.00
పెసరపప్పు	64.00 68.00
పప్పుసూనె 10 కిలోలు	18.06 13.12
బెల్లం పిండి	25.50 25.75
నువ్వులు	75.00 105.00

"సామిరంగా!
ఇది న్యాయానికి కాలంకాదు
నాదే ఒక దొంగబ్రతుకు. నాదగ్గరికి
వచ్చిపడ్డాడు చిరంజీవి నాకుజాలేసింది
చిట్టితమ్ముడు" అని పిలిచేదాన్ని. తరువాత
తెలిసింది. వాడికి రావలసిన ఆస్తివుందట.
అది కాజెయ్యాలని వాడిపినతండ్రి చూస్తూ
వున్నాడట మాదొంగళ్లో ఆయనొకదొర! చిరంజీవిని
చంపదలచి ఆపని నాభర్తకే అప్పజెప్పాడు
నాభర్త ఒకగొర్రెతలకాయ డబ్బుకి ఆశపడి అనుకున్నది
ఒప్పుకున్నాడు. నేనుఏమైనా చిట్టితమ్ముణ్ణి
కాపాడుకోవాలనుకున్నాను. చిరంజీవి
పినతండ్రినామాదపిస్తోలు పేల్చాడు"
విజయగోపాల్ వారు

చిట్టితమ్ముడు
పూర్ణా థియేటర్
దర్శకత్వం: తిలక్

సంగీతం: పెండ్యాల.

దిల్‌షాద్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.

మరియు మార్కండేయ-వరంగల్

14వ సంయుక్త వారం
రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

రక్తసంబంధం (తెలుగు)

తా: పద్మశ్రీ, ఎస్. టి. రామారావు, దేవిక, శాంతారావు, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, సూర్యకాంతం.

దర్శకుడు: వి. మధుసూదనరావు. సంగీతం: ఘంటసాల

కమల్ - హైదరాబాద్ ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
7వ వారము!
మరియు రాజరాజేశ్వరి- వరంగల్. లోక్- నిజామాబాద్
—ఈస్టిండియా విడుదల

4వ సంయుక్త వారం!
పారథి స్టూడియోస్:

ఆత్మబంధువు

దర్శకత్వం: రామకృష్ణ.
దీపక్ రాజేశ్వర్
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
—నవయుగ.

నేటి రాత్రి నేటి రాత్రి
పి. వి. ఎమ్. స్టుడియోస్ సమర్పించు
మురుగన్ బ్రదర్స్:

ప్రజాశక్తి

దర్శకత్వం: ఎ.సి. త్రిలోకచందర్ ఎం.ఏ.
సంగీతం: విశ్వనాథన్ & రామమూర్తి
తా: జి. వి. సరోజ, కుమారి పద్మావతి, రామదాస్, అశోకన్, ఆనందన్.
నౌరంగ్ పరేడ్‌గ్రౌండ్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్
ఆటలు. 3-00, 6-15 9-30.
—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

Edited printed and published by N. NrothmReddy M. A for the Golkonda Publication Ltd at Golkonda Printing Press Hyderabad (A. P.)

1953 లో చైనాపట్ల భయం వెల్లడించిన పాకిస్తాన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

సరిహద్దు వివాద పరిష్కారము నిమిత్తము ప్రస్తుతము పాకిస్తాన్‌తో సంప్రదింపులు జరపడానికి ప్రయత్నిస్తున్న చైనా పూర్వమే 1951 లో ఆజాద్ కాశ్మీర్ సరిహద్దులపైకి తన సైనిక దళాలను పంపిందని తెలుస్తున్నది.

ఇందుకు పాకిస్తాన్ ప్రభుత్వము చైనా ప్రభుత్వానికి నిరసన తెలిపిందో లేదో తెలియరుచాలి పాకిస్తాన్ ప్రభుత్వపు అప్పటి విదేశ వ్యవహారాల మంత్రి (శ్రీ) జుల్ఫికార్ 5 1958 ఏప్రిల్ 2వ తేదీన పాకిస్తాన్ పార్లమెంటులో కమ్యూనిస్టు చైనా సైనిక దళాలు "కాశ్మీర్ ఉత్తరాగ్ర ప్రాంతములో" ప్రవేశించి పాకిస్తాన్ సరిహద్దులను అతిక్రమించాయని తెలియచేశారు. "ప్రజా రిపబ్లిక్ ఆఫ్ చైనా" పెట్టుకూడనివంటూ ఆయన ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు అందచేయ నిరాకరించారు. అయితే భద్రత నిమిత్తము కొన్ని చర్యలు తీసుకోవడము జరిగిందని చెప్పాడు. 1958 ఏప్రిల్ 8వ తేదీనాటి "పాకిస్తాన్ టైమ్స్" అనే పత్రిక కమ్యూనిస్టు చైనా సైనికులు హన్జా పర్వత ప్రాంతములో సరిహద్దులను అతిక్రమించారని ఒక వార్త ప్రచురించింది.

చైనా వారివల్ల ప్రమాదం రాగలదని పాకిస్తాన్ భయపడుతున్నదని కరాచీలోని "డాన్" పత్రిక 1959 అక్టోబర్ 8వ తేదీ సంచికలో ప్రచురించిన సంపాదకీయము మూలముగా స్పష్టమవుతోంది. చైనావారు భారత సరిహద్దులను కొద్ది కొద్దిగా ఆక్రమిస్తూ సరిహద్దులను అతిక్రమించారని భారత ప్రధాన మంత్రి (శ్రీ) నెహ్రూ భారత పార్లమెంటులో తెలియచేసిన తరువాత ఈ సంపాదకీయము వ్రాయబడింది. ఆ సంపాదకీయములో "రెండు వేల మైళ్ళ పొడవుగల మెక్ మోహన్ రేఖలో పెద్దభాగము, ప్రధాన భాగము భారతదేశానికి సంబంధించిన విషయం. కాని చైనావారి భూగోళ పటాలలో ఒకటి మన ప్రభుత్వానికి చిక్కిందని తెలుస్తున్నది. ఇందులో మనదేశ సరిహద్దున ఉత్తరాగ్ర ప్రాంతాలలో కొన్ని భూభాగాలు చైనావి కొందినవిగా చూపించబడినాయి. కమల పెరంగ్ కామ్రేడులు ఒక విషయం మన్నప్పటు చెయ్యడము మానిధ్యుక్త ధర్మం అనుకొంటున్నాము. పాకిస్తానుకు సంబంధించినంతవరకు ఏ సమయములో అయినాసరే ఏవిధంగానూ కూడా లొంగిపోవడమనేది ఉండదు. మెక్ మోహన్ రేఖయొక్క పవిత్రతను కాపాడి తీరవలసినదే. భూగోళపటాలు ఉండనీ, ఉండకపోనీ మా భూభాగంలో ఒక్క అంగుళము భూమి పోయినా సహించేదిలేదు."

మన సైనికులకు కమ్యూనిటీ రేడియో సెట్లు

హైదరాబాద్, డిసెం 24

హైదరాబాద్ ఆర్మీ రోడ్డులోగల డిఫెన్సు సివిలియన్ లోకేలింగ్ అండ్ రేడియో హౌస్ మన సైనికులకు విరాళంగా వాలుగు ఫిలిప్స్ కమ్యూనిటీ రేడియో సెట్లను, వాలుగు టేప్ స్పీకర్లతోపాటుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించింది.

బరోడా యూనివర్సిటీ నుండి భూరి విరాళాలు

బరోడా, డిసెం 24

బరోడాలోని ఎం. ఎస్. యూనివర్సిటీ విద్యార్థులు అధ్యాపకులుకలిసి రెండో కిస్తీగా జాతీయ రక్షణ నిధికి రూ. 1,696 తులల వగదు 14,383 గ్రాముల బంగారు బంగారం అందజేసిందన్నమాట.

దీనితో బరోడా యూనివర్సిటీ జాతీయ రక్షణ నిధికి రు. 50,897 తులల నగదు, 159.482 గ్రాముల బంగారం అందజేసిందన్నమాట.

(మొదటిపేజీతరువాయి)

భారతీయులపై యీ ఆక్షేప వాతావరణం కప్పుకున్నది. ఇది పరులు తెచ్చిపెట్టిన పరిస్థితి. దీన్ని ఎదుర్కొడానికి జాతీయతా మేల్కొంటి భిన్నభావాల్ని విసర్జించి ఏకమై నిలిచింది. ఈ అవాంతరస్థితిలో యూనివర్సిటీ అధ్యాపకులు విద్యార్థులు నిర్వహించదగిన పాత్ర గురుతరమైంది. విద్యార్థులు ఎన్.సి.సి. మున్నగు సంస్థల్లోకి చేరి రక్షణకు సన్నద్ధులుకావాలి. సుశిక్షిత సైన్యం చేయవలసినపని ఎంత ఉన్నప్పటికీ ఆ సైన్యానికి సమర్థ అకుంఠితమైన బలముగా ప్రజలంతా నిలవాలి మన ప్రజలు ఆ నైతికశక్తిని ప్రదర్శిస్తున్నారు, విజయం మనదేనని విశ్వాసం వాక్రుక్కింది అని ప్రధానమంత్రి నెహ్రూ తన ప్రసంగంలో అన్నారు.

భారత స్వాతంత్ర్యసమరంలో పోరాటాలు స్ఫూర్తిని నిచ్చిన మహాత్ముని వాయకత్వానికి రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రధాని జోహార్లర్పించారు.

అర్జించిన స్వాతంత్ర్యాన్ని వర్ధిల్లతరంవారూ నిలబెట్టుకోవాలి. ఇప్పుడెందుకు పిలుపువచ్చింది. ఈ స్వాతంత్ర్య పరిరక్షణకు త్యాగాలు చేయగల నేటి తరంవారు తమ మనస్సులు విద్వేష పంకిలంకాకుండా సత్యమార్గంలో నడుపవలసిన బాధ్యతను గుర్తెరగాలి అని నెహ్రూ అన్నారు.

పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

పార్లమెంటు సభ్యులు సమావేశ అనుభవాలకూ విశ్వభారతి కేంద్ర స్థానమని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు

వైస్ ఛాన్సలర్ వివరణ

విశ్వభారతి యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ శ్రీ ఎస్.ఆర్.దాస్ భారత దేశంపై క్రమ్ముకొన్న యుద్ధ మేఘాలు తొలగి తిరిగి పరిగత పూర్వకమైన ప్రశాంతి నైతికవాతావరణ స్నిగ్ధచంద్రికలు విరియగలవన్న ఆశాభావాన్ని తన ప్రసంగములో వెల్లడించారు. చైనా దురాక్రమణవల్లసాధింపబడిన జాతీయ సమైక్యతను కూడా ఆయన ప్రస్తావించారు. విశ్వభారతి తరపున రక్షణ నిధికి కేవల రూపాయల నిస్తున్నట్లు యన ప్రకటించారు. కొందరువిద్యార్థులు ఆలాయ్యులభార్యలు కలిసి మరో 200 గ్రాముల బంగారు ఆభరణాలిచ్చారు. పాతభవన్‌కు చెందిన ఒకబాలిక తాను పాలు త్రాగే వెండిపాత్రను ఇచ్చివేసింది.

విశ్వభారతి విద్యార్థులు పలువురు ఎన్.సి.సి. లో చేరారని 200 మంది బాలికలు ప్రథమచికిత్స శిక్షణ పొందుతున్నారని కూడా వైస్ ఛాన్సలరు తెలిపారు.

అన్నామలై యూనివర్సిటీ వైస్ ఛాన్సలరు డా॥ సి.పి. రామస్వామి అయ్యర్ పట్టభద్రదినం చేశారు.

జాతీయ రక్షణనిధికి చెక్కులు

హైదరాబాద్, డిసెం 24

చాలామంది ప్రజలు జాతీయ రక్షణనిధికి విరాళాలుగా పంపే చెక్కులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేరిట పంపుతున్నారు. మార్చబడిన విధానం ప్రకారం ఇకనుంచి అట్టి చెక్కులను జాతీయరక్షణ నిధి అనే పేరుతో పంపితే సరిపోతుంది.

పా ఇవాయత్‌గంజ్ రోడ్డుపై వన్ వే ట్రాఫిక్

హైదరాబాద్, డిసెం 24

1961 డిసెంబరు 5వ తేదీన జారీ చేసిన ప్రకటనకు మార్పుగా, హైదరాబాదు పోలీసు కమీషనర్ కున్న అధికారాలను వినియోగించుకొని ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ట్రాఫిక్‌ను క్రమబద్ధంగా ఉంచడానికై పా ఇవాయత్ గంజ్ రోడ్డుపై 1.1.1969 నుండి వన్ వే ట్రాఫిక్‌ను అమలు జరుపుతున్నట్లు హైదరాబాద్ పోలీసు కమీషనర్ ప్రకటిస్తున్నారు.

ఈ క్రింది నిబంధనలు విధించబడ్డాయి:-

(అ.) జేగంబజారు వైపునుంచి వచ్చే బండ్లు అన్నీ పా ఇవాయత్‌గంజ్ రోడ్డు ద్వారా పోవచ్చు (ఆ.) మంగళ్ ఘాట్ వైపునుంచి వచ్చే అన్ని బండ్లూ, పా ఇవాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్ ఎదుటనుంచి పోలీసువారి రోడ్డుమీదుగా మళ్లింపబడతాయి.

హెచ్.ఎస్.సి; ఇతర పరీక్షల ఫీజు

చెల్లింపునకుగడువుపొడిగింపు

హైదరాబాద్, డిసెం 24

తెలంగాణాప్రాంతంలో నిర్వహించబడిన హెచ్.ఎస్.సి. హాయ్యర్ సెకండరీ (మల్టీపర్పస్) స్కూలు సర్టిఫికెట్ పరీక్షకు హాజరై తప్పిన ప్రయివేటు అభ్యర్థులు తిరిగి ఆ పరీక్షకు కూర్చోడానికి తమదరఖాస్తులు లేటు ఫీజు లేకుండా 1968 జనవరి 5వ తేదీ లేటుఫీజుతో జనవరి 1 వ తేదీలోగా పంపాలి.

1968 అక్టోబర్ పరీక్షకు పూర్వం జరిగిన పరీక్షలకు హాజరైన అభ్యర్థులు తమదరఖాస్తులను లేటుఫీజు లేకుండా 1968 నవంబరు 15వ తేదీ లోపల, లేటుఫీజుతో నవంబరు 22వ తేదీలోపున పంపాలని నిర్ణయించారు. కాని పెక్కుమంది అభ్యర్థులు తాము పెక్కు కారణాలవల్ల సకాలంలో ఫీజు చెల్లించలేదనీ, తమను 1968 అక్టోబరు పరీక్షలలో తప్పిన అభ్యర్థులతోపాటు ఫీజు చెల్లించడానికి అనుమతించాలని విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వ పరీక్షల కమీషనరు వీరి విజ్ఞప్తులను పానుభూతితో పరిశీలించి యీ అభ్యర్థుల దరఖాస్తులను యీ సంవత్సరానికి మాత్రం ప్రత్యేకంగా లేటుఫీజుతో 1969 జనవరి 10 తేదీవరకు స్వీకరించాలని ఉత్తర్వు జారీ చేశారు. అందువల్ల నవంబరు 15 లేక 22 తేదీలలోగా తమ దరఖాస్తులను పంపలేకపోయిన ప్రయివేటు అభ్యర్థులు, విద్యార్థులు, తమ దరఖాస్తులను 1969 జనవరి 10వ తేదీవరకు లేటు ఫీజుతో పంపవచ్చు. జనవరి 10వ తేదీ తర్వాత వేరే దరఖాస్తులు పరిశీలించబడవు.

అక్టోబర్-మార్చి దిగుమతి విధానం

రు. 10 కోట్ల మేరకు దిగుమతులలో కోత

న్యూఢిల్లీ, డిసెం 24

అక్టోబర్ నుండి మార్చి మాసం వరకు అరు నెలలకై ప్రకటించినదిగుమతి విధానాన్ని అనుసరించి విదేశీ సరాదిగుమతి పూర్తిగా నిషేధింపబడింది.

మనదేశంలోని దిగుమతి దారులు దిగుమతి చేసుకునే వరుకులలో నిషేధింపబడిన వానిలో రిఫైండ్ ఫెర్రో మాంగనీస్. బ్రాస్టీల్ వాల్వులు, స్టీరింగ్ వీల్, హైడ్రాలిక్స్, మెకానికల్ ట్యూబులు, కాస్టు బ్రాస్ పైపు ఫిట్టింగులు, బైఫ్ కేటిల్ రివట్స్, స్టీల్ స్క్రాప్ కిళ్ళు, రాస్పులు ఉన్నాయి. ఈ ఆరునెలలకై దిగుమతికి అనుమతింపబడిన వరుకులు ఔషధాలు, పుస్తకాలు, ఎక్స్‌రే ఫిల్ములు, కొవ్వుచరుమాలు, రబ్బరుగర్భనిరోధ సాధనాలు, వాట్లిబార్స్, వాట్లి ఎక్స్‌ట్రాక్టు, మోటార్ శకటాలభాగాలు, ప్రింటింగ్ సామగ్రి.

ఈదిగుమతి విధానంవల్ల నిషేధింపబడిన వరుకుల మొత్తం విలువ రు. 8 నుండి 10 కోట్లవరకు ఉంటుంది. 1962 సంవత్సరపు తొలి తొమ్మిది నెలలలో మనదేశంలో పారిశ్రామికోత్పత్తి 8 శాతం పెరిగింది.

టి. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్ష

హైదరాబాదు, డిసెంబర్ 24

1968 అక్టోబర్‌లో జరిగిన ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలకు హాజరయిన ఉపాధ్యాయులైన ప్రైవేటు అభ్యర్థుల ఎస్. ఎస్. ఎల్. సి. మార్కులపత్రాలు 1968 డిసెంబరులో వారికి పంపబడుతాయి.

విశ్వవిద్యాలయ విద్యలో ప్రవేశానికి, లేదా పబ్లిక్ సర్వీసులో ప్రవేశానికి అర్హతగల మార్కులు సంపాదించి 1969 మార్చిలో జరిగే టి. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్ష (సెకండరీ గ్రేడ్ లేక లేక్ సీనియర్ గ్రేడు) లకు ప్రైవేటుగా హాజరు కాగోరేవారు పరీక్ష ఫీజును 1968 జనవరి 15వ తేదీలోగా ప్రెజిడెంటుకు చెల్లించి, దరఖాస్తులను తమ అధికారులద్వారా "ప్రభుత్వ పరీక్షల కమీషనర్, కార్యాలయం, ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్"కు 1969 జనవరి 31 వ తేదీలోగా పంపాలి.

మరుగైన వివరాలను జిల్లా విద్యాధికారులనుంచి తెలుసుకోవచ్చు. ఈ పరీక్షలు ఫొటోగ్రాఫ్ విధానంలో నిర్వహించబడతాయి.

కొలంబో తీర్మానం నెగ్గే నమ్మకంలేదు

అనమ్మకం తీర్మాన ప్రతిపాదక రాజ్యాలకే లేకపోయిందని ప్రిన్స్ సిహానౌక్

పాంఫే, డిసెం 24

కొలంబో రాజ్యాల సమావేశ తీర్మానం ఇండియాకుగాని, చైనాకుగాని ఆమోద యోగ్యం కాదని అవి తెలిసి కూడా తీర్మానంమీద సంతకం చేశాయని కాంబోడియా అధిపతి ప్రిన్స్ నరోదం సిహానౌక్ నిన్న ఒక పత్రికా గోష్ఠిలో అన్నాడు.

తీర్మాన ప్రతిపాదకులే తమకు విశ్వాసం లేదని పేర్కొనుకున్నారు. పెకింగ్, న్యూఢిల్లీలకు యీ తీర్మానం తీసుకొని సింహళ పత్రికాధిపతి చెబుతే వెంట ఉండడానికి వారే నిరాకరించారుని ప్రిన్స్‌సిహానౌక్ నిన్న తెలిపాడు.

చైనా తనఉద్దేశాల్ని రహస్యంగా ఉంచలేదనీ కొలంబో సమావేశం పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తే శాంతిసాధక పాత్రను మాత్రమే నిర్వహించి పరిమితంగా కృషి చేయాలని చైనా కోరి ఉన్నదని సిహానౌక్ అన్నాడు.

సవరించబడిన పర్యటన కార్యక్రమం ప్రకారం పరిశీలనలు జరుపుతూ డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య డిసెంబర్ 28 వ తేదీ ఉ 10 గంటలకు అల్వాల్ నుంచి నేరేడ్‌మెట్ వద్దకు చైనుదేరి వెళ్లారు. గోకినవల్లి, బమ్మలింలో కూడా పర్యటించిన తరువాత డిసెంబరు 27వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు హైదరాబాదుకు తిరిగివస్తారు.

ప్రావిడెంటు ఫండ్ వాటా హెచ్చింపు

వాల్గుపరిశ్రమలకు వర్తింపు

న్యూఢిల్లీ, డిసెం 24

1969 జనవరి మొదటి తేదీనుండి వాల్గు పరిశ్రమల్లో ప్రావిడెంట్ ఫండ్ వాటా ఆరుంతాపు శాతంనుండి 8 శాతానికి పెంచబడుతున్నది. ఈ వాలుగు పరిశ్రమలు సిగరెట్లు విద్యుచ్ఛక్తి మెకానికల్ లేక జనరల్ ఇంజనీరింగ్ ఉత్పత్తులు, ఉక్కు, ఇనుము, రేతిశాగికంశాశ ఇతరశాలు శాగితం పరిశ్రమలు. 50 లేక అంతకన్నా ఎక్కువ ఉండే ఈ పరిశ్రమలకు పై హెచ్చింపు వర్తిస్తుంది.

చేపలఉత్పత్తుల తయారీ శిక్షణ కేంద్రం

న్యూఢిల్లీ, డిసెం 24

సముద్రఉత్పత్తులగు చేపలు మొదలగు వాటితో ఆహార పదార్థముల తయారీ శిక్షణ కేంద్రాన్ని మంగళూర్‌లో ఏర్పాటు చేయబడిన తోడ్పడేందుకు ఆహార వినియోగశాఖ బ్యూరోకు వచ్చింది. ఈ కేంద్రానికై ఆహార్ రు. 11 లక్షల విలువచేసే సామాగ్రిని ఉచితంగా పంపినది. ఈ కేంద్రంలో ప్రభుత్వ సత్వ పరిశ్రమల శాఖ ఉద్యోగులకు ఇతరులకు శిక్షణ ఇవ్వబడుతుంది.

హైదరాబాద్ కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్
లిమిటెడ్ - హైదరాబాద్
టెలిగ్రాం: "అపెక్స్ బ్యాంక్" ఫోన్: నెం. 4610

జాతీయ రక్షణ నిధి పద్దుక్రింద

జమకట్టుటకు ప్రజలనుండి నగదు విరాళములు స్వీకరించబడును.

అట్టి విరాళములన్నిటికి వ్యక్తిగతముగా రసీదు పొందవచ్చును.

ఆహారం

మన రక్షణకు జీవనాడి

నిరంతరాయమైన ఆహార పదార్థాల సరఫరా దేశరక్షణ కృషికి జీవనాడి వంటిది. ఆహార రంగములో విజయాన్ని సాధించడం ప్రతి భారతీయుని విధి, అధికముగా ఉత్పత్తి చేయడానికి తోడ్పడి, ఎక్కువగా పొదుపుచేసి, ఏ పదార్థమూ వృథాచేయకుండా జాగ్రత్త పడండి.

- ఇంటిలో పొదుపు — తక్కువ సంఖ్యలో పదార్థాలను వండించండి, మంచి ఇంటిలో అయిన పదార్థాలు వృథాకాకుండా చూడండి. ప్రతి గృహిణి ఈ కృషికి తోడ్పడవచ్చును.
- వివాహాలలోనూ, వింధులలోనూ సాంఘికమైన, మత సంబంధమైన ఆడంబరాలు లేకుండా చూడండి.
- తప్పనిసరి అయితేనే విందులు జరపండి. సాధారణమైన ఆహార పదార్థాలను వండించండి.
- మారగోయలు, పండ్లు, చేపలు, మాంసం, గుడ్లు, పాలు - వీటితో మీ ఆహారాన్ని మన పొలాలలో తీసుకోండి. ముఖ్యంగా వరి, గోధుమ వంటి ఆహార ధాన్యాల వాడకం తగ్గించండి.

ఆహారాన్ని భద్రపరచి
భారతదేశ రక్షణ శక్తిని పరిరక్షించండి

ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ వారిచే జారీ చేయబడినది.

DA 68 637

పచ్చే సంవత్సరం నుండి ఆస్తిపన్ను హెచ్చింపు

భవనాలు, ఖాళీస్థలాల రీఅసెస్మెంటు పని రానున్న అక్టోబరులోగా ముగింపు

హైదరాబాదు, డిసెం 24

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో భవనాలు ఖాళీ స్థలాల విలువలను తిరిగి లెక్క వేయించి ఆ ఉరున ఆస్తిపన్ను సవరించడానికి పని ప్రారంభించాల్సిందిగా మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘం కమిషనర్‌ను ఆదేశించింది.

జంట నగరాల్లోనూ మొత్తంలక్షా 60 వేల భవనాలు, 2 వేల ఖాళీ స్థలాలు ఉన్నాయనీ వాని అసెస్మెంటు ఇంకా జరగలేదనీ తెలుస్తున్నది.

ఆస్తిపన్ను రీఅసెస్మెంటు కార్యక్రమం త్వరలో పే ప్రారంభమై 1968 అక్టోబర్ నాటికి ముగియగలదనీ 1968-69 ఆస్తి పన్నులిల్లుల్లో సవరింపు ఉండగలదనీ అనుకుంటున్నారు.

అయితే యీ రీఅసెస్మెంటు కృషి కీలకమవుగా వాల్యుయేషన్ అధికారులను వ్యూహమ వేసుకోడానికి కమీషనర్ చేసిన సూచనను స్థాయీ సంఘం నిరాకరించింది.

నెలవుల ప్రకటన నిబంధనల్ని ప్రభుత్వం తయారు చేసి పంపేవరకూ తన అధీనంలోని కార్యాలయాలకు, సంస్థలకు నెలవులు ప్రకటించే అధికారము మున్సిపల్ కమీషనర్ కుఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వ కార్యాలయాలకు ఇవ్వబడే నెలవులు కాక అదనముగా కార్పొరేషన్ కార్యాలయాలకు నెలవు లివ్వాలంటే మేయరుతో సంప్రదించి కమీషనర్ ఇవ్వవచ్చునని కాని వెంటనే ఆ విషయం ప్రభుత్వానికి తెలుపాలనీ తెలుస్తున్నది.

ఇటీవలగా కార్పొరేటర్లెవరైనా చనిపోయిన పుడు మున్సిపల్ కార్యాలయాలు మూసివేయ వచ్చునా? అనే విషయంపై వాదవివాదాలు జరిగిన విషయం పాఠకులు తెలిసినదే.